


# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక



బుధవారం 16-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 154 రూ।। 6.00





- అనుబంధాల ఆర్తిని నింపుకొని తర తరాల చరిత్రను మోసుకొస్తున్నాయి.
- ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పదాలనే పట్టించుకోలేదు.
- తెలంగాణ యాసను అవహేళన చేశారు.
- అవి పాటలా అని హేళన చేశారు.
- తెలంగాణ పదాలను చిన్నచూపు చూశారు.
- బాష అంటే మాది అని ఆంధ్రా రచయితలు నీలిగారు
- తెలంగాణ యాసను అడుగడునా తొక్కేశారు.
- తెలంగాణ జానపదాల మట్టి వాసనను ఛీదరించుకున్నారు
- తెలంగాణ ఆద్రతను చిదిమేశారు. వెలుగులోకి రాకుండా చేశారు.

# పాటల సామ్రాజ్యాన్ని ఏలుతున్న తెలంగాణ జానపదాలు!

## ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్న తెలంగాణ పాటలు







- తెలంగాణ అంటేనే ఛీదరించుకున్నంత పని చేశారు.
- ఇప్పటికి తెలంగాణ యాసను కొంత మంది ఓర్వలేక పోతున్నారు.
- తెలంగాణ పాటలు ప్రపంచాన్ని ఏలుతుంటే చూస్తున్నారు.
- తెలంగాణ పాటలు మోత మోగిస్తుంటే చూస్తున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

అవి పాటలే కాదు. పూదోటలు. జన పదాలు. జనం గుండెల్లో నుంచి వచ్చి ప్రల్లెల్లో అల్లుకున్న అనుబంధాలు. పాటల వైభావాన్ని చూసిన గీతాలు. పల్లె పదాల అందుకు న్న కిరీటాలు. వందల ఏళ్లక్రితమే అక్షరాలు రాకపోయినా జనం మదిలో నుంచి వెల్లువలా పొంగిన పాల వెల్లువలు. తెలంగాణ జన పదాలు. వందల ఏళ్లయినా చెక్కు చెదరని పాటల కోటలు. అందుకు తరాలు గడిచినా, అంతరాలు కొనసాగినా వాటి జీవం అలాగే వుంది. వాటి పరిమళలం సజీవమై సాగుతోంది. ఎందుకంటే అవి తెలంగాణ పల్లెలతో పెనవేసుకున్న పాటల బంధాలు. మనషుల మధ్య నిలిచిన అనుబంధాలు. మనసును తట్టిలేపే చైతన్య దీపికలు. మంచిని పెంచే మానవతా విలువలు. సూర్తిని నింపే పాటలే దివిటీలు. చైతన్య బావాలు అద్దుకున్న పల్లె పదాలు. పూర్వపు రోజుల్లో సంతోషమైనా, ఆనందమైన, కష్టమైనా, నష్టమైనా, విశాదమైనా మనసు పొరల్లోనుంచి వచ్చే పాటలే ఓదార్పులు. నిట్టూర్పులను తరిమేసే గొప్ప మార్పులు. ఆడపడుచులు బతుకమ్మ పండుగలకు, పొలాల్లో పని చేస్తున్న వేళల్లో అలసట మర్చిపోయేందుకు పాడే పాటల్లో ఆర్తి వుండేది. ఆద్రత కనిపించేంది. కష్టం మర్చిపోయేలా చేసేది. దుఖం దిగమింగుకునేలా చేసేది. ధైర్యం నింపేందుకు కూడా ఆ పాటలే దోహపడేవి. చెరువు కట్ట మీద ఉయ్యాల ఊగినంత సులువుగా పాటలు వరదలా తెలంగాణ పల్లెల్లో పారేవి. తెలంగాణ జన పదాలు. ఆ పాటలు ఇప్పుడు ప్రపంచాన్ని ఊపేస్తున్నాయి. ఉర్రూతలూగిస్తున్నాయి. అర్దాలు తెలియకపోయినా తెలంగాణ స్వరంలో వినిపిస్తున్న ఆ గానాలు గంగవెర్రులెత్తుతున్నాయి. సంగీత సాగరంలో ప్రపంచాన్ని ఓలలాడిస్తున్నాయి. తెలంగాణ పాటలకు సంగీత స్వరాలు అవసరం లేదు. పల్లవికోసం ట్యూన్‌లు కట్టాల్సిన పని లేదు. ఆ పాటల్లోనే స్వరాలు దాగి వుంటయి. అవే పాటను పరవశింపజేస్తాయి. సరిగమల మధ్య నలిగిపోకుండా స్వేచ్ఛగా సాగుతాయి. అందుకే తెలంగాణ పాట ఇప్పుడు ప్రపంచం మొత్తం తిరిగి వస్తోంది. కాని తెలంగాణ పాట వెలుగులోకి రావడానికి, వెలుగులు చూడడానికి చాలా కాలం పట్టింది. అందుకు ఉమ్మడి పాలన శాపంగా పరిణమించింది. తెలంగాణ పదమంటేనే చిన్న చూపు చూసిన ఆంధ్రులకు తెలంగాణ యాసను నచ్చలేదు. మెచ్చలేదు. అందుకే తెలంగాణ పాటకు స్థానం కలగలేదు. ఆ రోజుల్లో అయినా అక్కడో ఇక్కడో తెలంగాణ పదాలతో కూడిన పాటలు ఎంతో హిట్ అయినా వాటికి పట్టం కట్టడానికి ఆంధ్రా పెద్దలకు చేతులు రాలేదు. ఆ పాటలను కేవలం ఆర్ట్ సినిమాల్లో మాత్రమే వాడుకునే వారు. జనం ముందుకు రాకుండా అడ్డుకునేవారు. అయితే ఆ పల్లె పదాలు, ఆ జన పదాలు తెలంగాణలో అప్పుడూ ఇప్పుడూ మారు మ్రోగుతూనే వుండేది. ఒక దశకు వచ్చే సరికి తెలంగాణ జన పదాలు అంటే నక్సలైట్ల పాటలు అని ముద్రవే వేసే దాకా వచ్చారు. అందుకే తెలంగాణ గొంతులు అనేకం మూగపోయాయి. తెలంగాణ మట్టి పరిమళాలు కొన్ని రోజులు అజ్ఞాత వాసం చేశాయి. ఇప్పుడు స్వేచ్ఛతో తెలంగాణను దాటి ప్రపంచపు అంచుల దాకా వెళ్తున్నాయి. విదేశాలల్లో కూడా తెలంగాణ పాటలు రాజ్యమేలుతున్నాయి. సంగీత సామ్రాజ్యాలను సృష్టిస్తున్నాయి. ఒక్కో పాట ఒక ప్రభంజనమై సాగుతోంది. తెలంగాణలో పాటల్లో ఆర్తి వుంటుంది. ఆద్రత వుంటుంది. చెమట చుక్కలతో నిండి వుంటుంది. మట్టి వాసనను మోసుకొస్తుంది. కొమ్మ రెమ్మకూడా పాటలకు పరవశించిపోతాయి. అందుకే జనం హృదయాలను తెలంగాణ పాట కదిలిస్తోంది. తెలంగాణకు అన్ని రకాలుగా జన పదం పనికొచ్చింది. తెలంగాణ జన పదంలో ప్రశ్న వుంటుంది. సమాధానం వుంటుంది. నిలదీయడం వుంటుంది. నిండు దనం వుంటుంది. ఎదిరింపు వుంటుంది. బెదరింపులకు భయపడని తత్వం కనిపిస్తుంది. ఎంతటి వారినైనా కరిగిస్తుంది. అర్దం చేసుకుంటే మానత్వాన్ని నింపుతుంది. కాని ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పదాలన ద్వేషించారు. నిందించారు. అసలు జన పదాలనే పట్టించుకోలేదు. అవి పదాలా అని పుల్ల విరుపు మాటలు మాట్లాడారు. మరి ఇప్పుడు ఆ పాటలే కావాలని సినీ జగత్తు కూడా కోరుకుంటుంది. ఒకప్పుడు వేటూరు, ఆరుద్ర, ఇలా చెప్పుకుంటూ అందరు సినీ గేయ రచయితలు ఆంధ్రాకు చెందిన వాళ్లే. ఏడాదికి వంద సినిమాలు తయారైతే అందులో ఒక్క తెలంగాణ కవి పేరు కనిపించేది కాదు. అక్కడో ఇక్కడో అన్నట్లు ఏ ఐదారేళ్లకో ఒకసారి గద్దర్ పాట వినిపించేది. ఇక్కడ కూడా నక్సలైట్ల సినిమాలకు వాడుకొని తెలంగాణ పాటపై నిషేదం వరకు తెచ్చారు. అసలు తెలంగాణ పాటలంటే విప్లవకారుల పాటలే అని ముద్ర వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వచ్చిన అనేక పాటలను కూడా వెలుగులోకి రాకుండా చేశారు. కాని ఇప్పుడు తెలంగాణ యాస అంటే ఇది. తెలంగాణ పాట అంటే ఇది అని ప్రపంచం తెలుసుకుంటోంది. అయితే ఎప్పటి పరిస్దితులకు అనుగుణంగా తెలంగాణ పాట తన నడకను మార్చుకోవడం కూడా కనిపిస్తోది. ఇది ఇతర బాషలకు తెలియని ఒక గొప్ప సందర్భం. ఉద్యమ కాలంలో వచ్చిన పాటలకు ఒక ఆర్తి వుంటుంది. ఇప్పుడు వస్తున్న తెలంగాణ పాటలకు మరో శైలి వుంది. అయితే ఆ శైలిలు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. కొన్ని వందల ఏళ్ల నుంచి తెలంగాణ అణువనువులోనూ నిండిపోయి వున్నాయి. ప్రపంచమంతా తెలంగాణ జన పదాలను ఒడిసి పట్టుకుంటుంటే ఇంకా కొంత మంది ఆంధ్రులకు నచ్చడం లేదు. ఇప్పటికీ విషం కక్కుతూనే వున్నారు. పాటల్లో అర్థాలు అర్థం కాక, పదాలనే తప్పు పడుతున్నారు. కెమెర పట్టిన్నడే సీమ దరస సిన్నోడు నుంచి మొదలైన పాటల ప్రవాహం రోజు రోజుకూ పెరుగుతూనే వుంది. తెలంగాణలో ఎక్కడ విన్నా జన పదాలే. ఒకప్పుడు పెళ్లిపేరంటాలు ఏవైనా సరే సినిమా పాటలు వినిపించేవి. ఇప్పుడు తెలంగాణలో అప్పటి సినిమా పాటలకు స్దానం లేదు. రా ను..నే రాను.. అంటూ ప్రజలను పాటల ప్రపంచంలో ఓలలాడిస్తున్న తెలంగాణ జనపదమే వినిపిస్తోంది. తాజాగా ఏశ నాగుల కట్ట మీద వేసిన ఉయ్యాలా..ఊగదమే బాల..అనే పాట ఎంత హిట్ అయ్యిందో చూస్తూనే వున్నాం. దాంతో ఇప్పుడు వస్తున్న సినిమాల్లో తెలంగాణ యాసతో జన పదం లేకుండా పాటలు వుండడం లేదంటే ప్రజలు ఎంత ఆస్వాదిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇంతటి రసజ్ఞత దాగి వున్న పాటలను కొన్ని దశాబ్దాల పాటు వెలుగు చూడకుండా చేశారు. తెలంగాణ పదాలనే సినిమా వాళ్లు పట్టించుకోలేదు. తెలంగాణ యాసను అవహేళన చేశారు. ఇది కూడా పాటలేనా అని హేళన చేశారు. సంగీత స్వరాలు లేవంటూ ,తెలంగాణ వాళ్లకు సంగీతమే తెలియదంటూ ఎద్దేవా చేసేవారు. పాట రాయడమంటే మాటలా? అని ప్రశ్నించారు. తెలంగాన కవులు సినిమా పాటలు రాసేందుకు ఎంతో మంది ముందుకొచ్చినా ఆదరించలేదు. ఆ పాటలను లెక్క చేయలేదు. బాష అంటే మాది అంటూ ఆంధ్రా సినీ ప్రముఖులు నిలిగే వారు. ముఖ్యంగా ప్రత్రికా సమాజం తెలంగాణ యాసను కనుమరుగు చేసింది. తెలంగాణ పదాల స్ధానంలో ఆంధ్రా యాసను బలవంతంగా రద్దింది. తెలంగాణ రాకపోతే ఇప్పటికీ తెలంగాణ యాస సగం అంతరించేది. ఎందుకంటే తెలంగాణ నడిబొడ్డు హైదరాబాద్‌లోనే తెలంగాణ యాసకు అవమానం చేస్తూ వచ్చారు. తెలంగాణ యాస మాట్లాడేవారిని అదో రకంగా చూసేవారు. దాంతో కొంత మంది తెలంగాణ ప్రజలు కూడా ఆంధ్రా యాసకు అలవాటు పడి పోయారు. తెలంగాణ యాసను అలా అడుగడుగునా తొక్కేశారు. తెలంగాణ జనపదాలు అర్దంకాకా చీదరించుకున్నారు. అసలు తెలంగాణ యాసకు పాట అంటే ఏమిటో తెలియదని చీదరించుకున్నంత పనిచేశారు. కాని ప్రతి దానికి ఒక కాలం వస్తుంది. తెలంగాణ యాస ప్రపంచాన్ని దున్నెయడానికి ఇప్పుడు సమయం వచ్చింది. ఉమ్మడి రాష్ట్రం అనేది రాకుంటే తెలంగాణ పాట ఎప్పుడో ప్రపంచాన్ని తాకేది. కాని ఆ అవకాశం ఆంధ్రా రూపంలో మరుగున పడిపోయింది. కాని ఇప్పుడు తెలంగాణ యాస తాండవం చేస్తోంది. తెలంగాణ జనం రుద్ర తాండవం చేస్తోంది. పాటల మోత మోగిస్తోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక
22nd ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 16-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 154 రూ॥ 6.00




# రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ వెయ్యిరోజుల తిరుగులేని పాలన

## మాస్ లీడర్‌గా కాంగ్రెస్‌ను నిలబెట్టిన రేవంత్







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- కర్ణాటక తర్వాత అధిష్టానానికి తెలంగాణనే బలమైన అండ
- అసమ్మతి రాజకీయాలకు సమర్థవంతంగా చెక్ పెడుతున్న రేవంత్
- కొండా సురేఖ ఎపిసోడ్‌లో కఠినంగా వ్యవహరించి పార్టీలైన్‌ను కాపాడిన నేత
- బీఆర్ఎస్, బీజేపీలను దీటుగా ఎదుర్కొంటున్న వైనం
- జాతీయ పార్టీ అయినా, కాంగ్రెస్ కు ఊపిరిపోస్తున్న రేవంత్ ఛరిష్మా
- క్లీన్ చీట్ నాయకులున్నా రాష్ట్ర వ్యాప్తంగా ఛరిష్మాలేకపోవడం లోపం
- ఉమ్మడిగా సాగాలన్నా విభేదాల కుంపట్లు
- అందుకే రేవంత్ ఛరిష్మాతో కాంగ్రెస్‌కు అధికారం

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive





**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై విజయవంతంగా వెయ్యిరోజులు పూర్తి చేసుకుంది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో సాగుతున్న రోజుల పాలన కేవలం తాత్కాలిక విజయాలకే పరిమితం కాకుండా, తెలంగాణ భవిష్యత్తు తరాలకు ఒక సువర్ణ అవకాశంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు మరియు









ఈ పాలన.. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, సంక్షేమం మరియు అభివఅద్ధి రంగాలలో సరికొత్త రికార్డులను సఅష్టిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే, సుస్థిరమైన రాష్ట్రాభివృద్ధికి ఈ వెయ్యి రోజుల కాలం బలమైన పునాది వేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం, ఉచిత విద్యుత్, మరియు ఇందిరమ్మ ఇండ్ల వంటి కీలక సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి చేర్చడంలో ప్రభుత్వం అపూర్వ విజయం సాధించింది. దాదాపు 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, అన్నదాతల్లో కొత్త భరోసా నింపింది. విద్యా వ్యవస్థలో మార్పులు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు మరియు నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచింది. రాబోయే ఐదేళ్లలో హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, మెట్రో ఫేజ్-2 విస్తరణ మరియు భారీ మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టింది. పారదర్శకమైన పారిశ్రామిక విధానాల వల్ల అంతర్జాతీయ సంస్థలు తెలంగాణ వైపు మొగ్గు చూపుతున్నాయి, దీనివల్ల వేలాది కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. గత పాలకుల కేంద్రీకృత వ్యవస్థకు భిన్నంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సెక్రటేరియట్ తలుపులను సామాన్య ప్రజల కోసం తెరిచి 'ప్రజా పాలన'కు నిజమైన అర్థాన్ని ఇచ్చింది. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ, వెనుకబడిన వర్గాల (ఓబీసీ) సంక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో కూడిన ఈ వెయ్యి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




### ఆరు గ్యారంటీల అమలు

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల (అభయహ స్తం) అమలుకు సంబంధించిన తాజా ప్రగతి మరియు పూర్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతఅత్వంలోని ప్రభుత్వం ఈ పథకాల నిర్వహణకు గాను బడ్జెట్‌లో భారీగా నిధులను కేటాయిస్తూ అమలు ప్రక్రియను ముందుకు తీసుకెళ్తోంది

**మహాలక్ష్మి పథకం:** మహిళల ఆర్థిక స్వావలంబన, రవాణా భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథ కం రూపొందించబడింది.

**ఉచిత బస్సు ప్రయాణం:** రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలు, మరియు ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో పూర్తి ఉచిత ప్రయాణ సదుపాయం విజయవంతంగా కొనసాగుతోంది.

**రూ. 500లకే గ్యాస్ సిలిండర్:** అర్హులైన తెల్ల రేషన్ కార్డ్ కలిగిన కుటుంబాలకు వంటగ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ. 500లకే అందిస్తు న్నారు.

**ఆర్థిక సాయం:** అర్హులైన మహిళలకు నెలకు రూ. 2,500 ల నగదు బదిలీ అందించేం దుకు విధివిధానాల ప్రక్రియ సాగుతోంది. గఅహ జ్యోతి పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గించేందుకు ఈ పథకం అమలు చేయబడుతోంది.

**200 యూనిట్ల ఉచిత విద్యుత్:** గృహ వినియోగదారులకు ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ (జీరో బి ల్లు) సౌకర్యాన్ని ప్రభుత్వం విజయవంతంగా అందిస్తోంది.

**రైతు భరోసా :** రైతాంగానికి పెట్టుబడి సాయం అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం దీని ఉద్దేశం.

**పెట్టుబడి సాయం:** రైతులకు మరియు కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు రూ. 15,000 ల పెట్టుబడి ఆర్థిక సా యం అందించేందుకు ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో ఏకంగా రూ. 18,000 కోట్ల భారీ నిధులను కేటాయించింది.

**ఉపాధి కూలీలకు సాయం:** వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12,000 సా యం.పంట బోనస్: వరి పంటకు క్వింటాలుకు రూ. 500 ల అదనపు బోనస్. దీనితో పాటు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ పథకాన్ని కూడా విజయవంతంగా చేపట్టింది. .

**ఇందిరమ్మ ఇండ్లు:** సొంత ఇల్లు లేని పేదలకు ఆశ్రయం కల్పించే విప్ల వాత్మక గృహ నిర్మాణ పథకం.

**ఇంటి నిర్మాణానికి సాయం:** సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు.

**ఇంటి స్థలం:** ఇల్లే లేని పేదలకు ఉచితంగా ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షల నిధులు సమ కూరుస్తారు.

**తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం:** ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారు.

**యువ వికాసం:** విద్యార్థుల ఉన్నత చదువులకు మరియు యువత ఉపాధికి భరోసా కల్పించే పథకం.

**విద్యా భరోసా కార్డ్:** కాలేజీ విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం రూ. 5 లక్షల విలువైన విద్యా భరోసా కార్డులను అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

అంతర్జాతీయ పాఠశాలలు: రాష్ట్రంలోని ప్రతి మండలంలో ప్రతిష్టాత్మక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాపన ప్రక్రియ చేపట్టబడింది.

**చేయూత:** సమాజంలోని వృద్ధు లు, చేతివఅత్తుల వారు, మరియు అనారోగ్య బాధితులకు సామాజిక భద్రత కల్పించే పథకం.

**పెంచిన పింఛన్లు:** వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు మరియు ఎయిడ్స్‌బాధితులకు నెలవారీ పింఛనును రూ. 4,000 లకు పెంచేందుకు, అలాగే దివ్యాంగులకు పింఛనును రూ. 6,000 లకు పెంచేందుకు బడ్జెట్‌లో రూ. 14,861 కోట్లు కేటాయించారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ:** పేదలకు ఉచిత వైద్య సహాయం అందించేందుకు వైద్య బీమా పరిమితిని ఏకంగా రూ. 10 లక్షలకు పెంచి నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.

### రైతు సంక్షేమం

తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్న ప్రజా ప్రభుత్వం అన్నదాతల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతోంది. "రైతు సంక్షేమమే శ్వాసగా" ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతఅత్వంలోని కాంగ్రెస్ సర్కార్ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ వ్యవసాయ రంగాన్ని దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబెడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఇచ్చిన మాట ప్రకారం కేవలం స్వల్ప వ్యవధిలోనే రూ. 2 లక్షల వరకు గల రూ. 20,617 కోట్ల మేర రైతు రుణాలను మాఫీ చేసి, దాదాపు 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు బ్యాంకుల అప్పుల భారం నుండి విముక్తి కల్పించింది. **రైతు భరోసా నిధుల వెల్లువ:** సాగు పెట్టుబడి సాయంకింద లబ్ధిదారులైన అర్హులైన కోట్లాది మంది రైతుల ఖాతాల్లోకి రూ. 9,000 కోట్ల నిధులను నేరుగా జమ చేసి ప్రభుత్వం అండగా నిలిచింది.

**ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు:** అన్నదాతలు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, రికార్డు స్థాయిలో రూ. 90,000 కోట్ల నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి చెల్లించింది.

**వరి పంటకు అదనపు బోనస్:** రైతులను మరింత ప్రోత్సహించేందుకు సాధారణ ధరలతో పాటు వరి పంటకు క్వింటాలుకు రూ. 500 ల ప్రత్యేక బోనస్ సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. పంట పొలాలకు అంతరాయం లేని, నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్

12లో





నిష్పాక్షికమైన వార్తల నిజరూపం

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

బుధవారం 16-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 154 రూ॥ 6.00

# 1,000 days of unchallenged Congress governance under Revanth's leadership

- Revanth has established himself as a mass leader, revitalizing the Congress party




- Revanth is effectively curbing internal dissent
- He upheld the party line by acting firmly during the Konda Surekha episode
- He is countering the BRS and BJP effectively
- Revanth's charisma is breathing new life into the Congress as a national party
- While there are leaders with clean images, a lack of state-wide charisma among others remains a drawback
- Internal rifts persist despite the need for a united approach
- That is why Congress owes its power to Revanth's charisma






## After Karnataka, Telangana has become a pillar of strength for the party high command

**Hyderabad, NetiDhathri:** A "people's government" led by Revanth has successfully completed 1,000 days in office in Telangana. Under the leadership of Chief Minister Anumula Revanth Reddy, this administration is steering the state toward progress and setting new benchmarks in welfare and development. While fulfilling election promises, this 1,000-day period has laid a solid foundation for the state's sustainable growth. The government has achieved remarkable success in implementing key welfare schemes—such as free bus travel for women, free electricity, and the 'Indiramma Houses' program—at the grassroots level. It has also successfully implemented a farm loan waiver scheme of up to approximately ¹ 2 lakh, instilling renewed confidence among the farming community. Employment opportunities for the youth have been enhanced through reforms in the education system, the establishment of a Skill University, and the acceleration of the government recruitment process. Initiatives such as the Musi River rejuvenation project, the expansion of the Metro (Phase-2), and massive infrastructure development have been launched with the aim of transforming Hyderabad into a world-class city over the next five years. Transparent industrial policies have attracted international organizations to Telangana, resulting in investments worth thousands of crores flowing into the state. Departing from the centralized system of previous administrations, the Revanth Reddy government opened the doors of the Secretariat to the common people, thereby giving true meaning to "people's governance" (Praja Palana). Prioritizing social justice, the government has taken revolutionary decisions for the welfare of backward classes (OBCs). Political analysts and the public alike have expressed appreciation, noting that Chief Minister Revanth Reddy's visionary 1,000-day tenure is not merely about short-term successes but represents a golden opportunity for the future generations of Telangana.

**Implementation of the Six Guarantees**

Details regarding the latest progress in implementing the "Six Guarantees" (Abhaya Hastham), as announced in the Telangana Congress government's election manifesto, are provided below. The government, led by Chief Minister Revanth Reddy, is driving the implementation process forward by allocating substantial budgetary funds for these schemes.

Mahalakshmi Scheme: This scheme was designed with the aim of fostering women's financial self-reliance and alleviating the burden of transportation costs. Free Bus Travel: A facility for completely free bus travel is successfully continuing for women, girls, and transgender individuals across the state on Telangana RTC 'Palle Velugu' and 'Express' buses. Gas Cylinder for ¹ 500: Eligible families holding 'White Ration Cards' are being provided with cooking gas cylinders for just ¹ 500. Financial Assistance: The process of formulating guidelines to provide a monthly cash transfer of ¹ 2,500 to eligible women is underway. Gruha Jyothi Scheme: This scheme is being implemented to reduce the electricity cost burden on poor and middle-class families. 200 Units of Free Electricity: The government is successfully providing up to 200 units of free electricity (zero-bill facility) per month to domestic consumers. Rythu Bharosa: The objective of this scheme is to make agriculture profitable by providing investment support to the farming community. Investment Support: The government has allocated a massive ¹ 18,000 crore in the annual budget to provide annual investment support of ¹ 15,000 per acre to farmers and tenant farmers. Support for Farm Labourers: Annual assistance of ¹ 12,000 for agricultural laborers. Crop Bonus: An additional bonus of ¹ 500 per quintal for paddy crops. In addition to these, the government has also successfully implemented a farm loan waiver scheme of up to ¹ 2 lakhs, executed in order of priority. Indiramma Houses: A revolutionary housing scheme providing shelter to the poor who do not own a home. Assistance for House Construction: Financial aid of ¹ 5 lakh is provided for constructing an Indiramma house to destitute families who own a plot of land but lack a house. House Site: For the poor who own neither a house nor land a house site is provided free of cost along with funds of ¹ 5 lakh. Honour for Telangana Activists: A house site measuring 250 square yards has been allocated to activists of the separate Telangana movement. Youth Development: A scheme ensuring support for students' higher education and youth employment. Vidya Bharosa Card: Plans have been finalized to provide 'Vidya Bharosa' cards worth ¹ 5 lakh to college students for their higher education. International Schools: The process of establishing prestigious Telangana International Schools in every mandal of the state has been initiated. Cheyutha: A social security scheme for the elderly, artisans, and those suffering from chronic illnesses. Increased Pensions: A budget allocation of ¹ 14,861 crore has been made to raise the monthly pension to ¹ 4,000 for the elderly, widows, single women, handloom workers, and AIDS patients, and to ¹ 6,000 for persons with disabilities. Rajiv Arogyasri: To provide free medical assistance to the poor, the medical insurance limit has been significantly raised the limit to ¹ 10 lakh and made quality corporate medical care accessible.

**Farmer Welfare**

The people's government in Telangana is moving forward with the welfare of farmers as its utmost priority. With farmer welfare at the very heart of its agenda, the Congress government—led by Chief Minister Anumula Revanth Reddy—is implementing revolutionary decisions and schemes that are establishing Telangana's agricultural sector as a role model for the entire nation. The government is forging ahead on a path of progress, providing unprecedented financial security to the farming community. True to its promise, the government waived farm loans amounting to ¹ 20,617 crore (covering loans up to ¹ 2 lakh) within a short span, thereby relieving over 25 lakh farming families of their debt burden. A surge in 'Rythu Bharosa' funds: The government has stood by farmers by directly depositing ¹ 9,000 crore into the accounts of millions of eligible beneficiaries as cultivation investment support. A new record in grain procurement: Ensuring a remunerative price for the produce grown by farmers, the government has paid a record ¹ 90,000 crore directly into farmers' accounts. Additional bonus for paddy: To further encourage farmers, the government is providing a special bonus of ¹ 500 per quintal for paddy, in addition to the standard procurement price. Illuminating the lives of farmers, the government has allocated a massive ¹ 30,000 crore from the budget to ensure an uninterrupted, high-quality, 24-hour free electricity supply to agricultural fields. Agriculture: A Celebration, Not a Burden:-Thanks to the visionary and transparent policies of Chief Minister Revanth Reddy, agriculture in Telangana is transforming into a profitable venture. Revolutionary changes have taken place at the grassroots level by ensuring the timely availability of seeds and fertilizers—eliminating shortages—and by making modern technology accessible to farmers. There is widespread acclaim across rural areas for the Revanth government's commitment to uplifting farmers from the debt trap and empowering them to prosper.

**Employment for the Youth**

With the goal of transforming Telangana into a hub of employment, Revanth Reddy's people-centric government is forging ahead on the path of progress. It has ushered in a new era in the state by instilling fresh hope in unemployed youth—who had previously been left in despair due to the negligence of past administrations—through record-breaking job recruitment and the creation of employment opportunities. Beyond merely providing jobs, the government is taking revolutionary steps to mould the youth into skilled professionals capable of competing at an international level. Since assuming office, the Revanth Reddy government has successfully filled over 70,000 government posts through the TGPSC, utilizing transparent processes, and has handed over appointment letters to the candidates. Chief Minister Revanth Reddy personally announced the filling of another 40,000 vacancies in the near future, in line with the aspirations of the youth, and accelerated the recruitment notification process. A historic decision was taken to raise the maximum age limit to 44 years (and up to 49 years for reserved category candidates) to accommodate lakhs of aspirants who had previously lost their eligibility due to delays in notifications. This move has revived the dream of securing government employment for many unemployed individuals. To enhance the professional skills of the youth in alignment with industry needs, the government established a Skill University adhering to international standards, thereby creating opportunities for thousands of young people to secure top-tier jobs in corporate organizations. 'Rajiv Yuva Vikas' for self-employment: The government is extending support through the 'Rajiv Yuva Vikas' scheme by providing financial assistance and subsidies, enabling unemployed youth to establish their own businesses and industries. By attracting international organizations to the state, the government is propelling the industrial sector forward, creating thousands of new private-sector job opportunities in the IT, pharma, and manufacturing sectors. To ensure that recruitment processes do not get mired in issues like paper leaks and court cases—as seen in the past—the Revanth Reddy government has completely overhauled the TGPSC board, modeling it after the UPSC. Jobs are being proudly provided to talented youth through the highly transparent conduct of Group-1, Group-2, Group-3, and DSC examinations. Unemployed individuals and the student community across the state are expressing widespread appreciation for the vision of Chief Minister Revanth Reddy, who is involving the youth in the reconstruction of Telangana and paving the way for their bright future.

**Hyderabad as a Global City**

The people's government is scripting a new chapter to elevate Bhagyanagar—the engine of Telangana's economic growth—to the ranks of world-class metropolitan cities. With remarkable vision and a focus on the needs of future generations, Chief Minister Anumula Revanth Reddy is transforming Hyderabad into an international hub. Moving beyond the IT sector alone, the city is being propelled forward through a blend of environmental sustainability, world-class infrastructure, and massive investments.

India's Future City: The government is ambitiously developing this project, spanning approximately 30,000 acres, as the country's first 'Net-Zero Smart City.' Future City is set to emerge as a hub for Artificial Intelligence international data centres, advanced manufacturing, and global research.

Musi River Rejuvenation Project: To restore the city's historical grandeur and transform the 55-kilometer-long Musi River corridor into an eco-friendly international tourism destination, the government has sanctioned ¹ 7,345.12 crore for the first phase and accelerated the execution of works. Mega Infrastructure Package: To strengthen Hyderabad's urban transport sector and ensure connectivity meeting international standards, the government is rapidly advancing the Metro Rail Phase-2 expansion and the Regional Ring Road (RRR) project.

Global Knowledge and Skill Hub: In addition to establishing the 'Young India Skill University' to equip youth with globally relevant employment skills, the government is bringing offshore campuses of prestigious foreign universities (such as the University of London) to Hyderabad.

Comprehensive Urban Governance: To cater to the growing population within the Outer Ring Road (ORR) metropolitan area, the government is ensuring highly transparent administration through the 'QURE-2026' Act, coordinating the efforts of HYDRAA, the Water Board, the Police, and municipal bodies. A Prime Destination for Global Giants: Following Chief Minister Revanth Reddy's personal visits to the US and Europe, global IT giants—including Apple, Google, Microsoft, Meta, Nvidia, and Amazon—are significantly expanding their massive campuses and Global Capability Centers (GCCs) in Hyderabad. In terms of investment, Hyderabad is emerging as a competitor not only to cities in neighboring states but also to international hubs like Singapore and Tokyo. Entrepreneurs and city residents alike are expressing great enthusiasm for the Revanth government's vision of transforming Hyderabad into a highly livable, green, and safe international metropolis—a key component of the broader plan to turn Telangana into a one-trillion-dollar economy.

Inflow of Investments

The people's government, forging ahead with a robust goal to transform Telangana into a one-trillion-dollar economy, is setting new records in the industrial sector. International investments are pouring into the state, driven by Chief Minister Anumula Revanth Reddy's personal visits to London, the USA, and Davos, as well as the transparent policies he has championed. Today, Telangana stands as a leader in the country, serving as a trusted destination for global investors. Thanks to the implementation of highly business-friendly policies, investments worth ¹ 1.29 lakh crore have flowed into the state through the TG-iPASS system, creating new job opportunities for over 78,000 young people. Furthermore, historic Memorandums of Understanding (MoUs) worth ¹ 5.75 lakh crore were signed with major domestic and international corporations during the prestigious 'Telangana Global Rising Summit' organized by the government. Global e-commerce and cloud giant Amazon has announced an additional investment of $7 billion (over ¹ 60,000 crore) to expand its infrastructure in Telangana and has rapidly commenced operations. Expressing confidence in the world-class 'Bharat Future City' project, the Trump Media and Technology Group made a significant announcement regarding plans to invest a massive ¹ 1 lakh crore in Telangana over the coming decade. Driven by continuous government support, Telangana's IT exports are projected to reach a record ¹ 3.97 lakh crore by 2025-26, while direct employment in the IT sector has surpassed the 12.14 lakh mark. The availability of world-class infrastructure has led to the establishment of over 355 Global Capability Centers (GCCs) in the BFSI and Life Sciences sectors in Hyderabad. In 2026 alone, another 40 international companies selected Hyderabad as their destination of choice. In addition to introducing a new 'Life Sciences Policy-2026' to foster growth in the pharma and healthcare sectors, the government is attracting investments by offering substantial incentives for green energy and electric vehicle (EV) manufacturing, with a focus on environmental sustainability. While continuing the industry-friendly policies of previous administrations, Chief Minister Revanth Reddy has further streamlined the system and instilled complete confidence among investors. The Revanth government has demonstrated remarkable determination by translating over 40 percent of the investment proposals secured in the last 1,000 days into actual projects on the ground, rather than limiting them to mere agreements. Industrial circles have showered praise on the duo of Chief Minister Revanth Reddy and IT & Industries Minister Duddilla Sridhar Babu for positioning Telangana at the forefront of the industrial sector and enabling it to compete globally.

Whether Revanth Reddy qualifies as a "mass leader" is a subject of great interest and debate among political analysts; there are two sides to this argument. Although the Congress is a national party with a solid foundation,


5 లో



# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



బుధవారం 16-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 154 రూ॥ 6.00







# 22ఏ పై అసెంబ్లీలో చర్చకు వ్యూహం

- రెవెన్యూ శాఖపై సీఎం రేవంత్ సమీక్ష
- జాబితాపై అధికారుల ప్రజంటేషన్.. మంత్రులతో ప్రత్యేకంగా చర్చ
- రాజీవ్ యువ వికాసం తొలి విడత సాయం నవంబర్ 19 నుంచి

హైదరాబాద్, నేటిధాత్రి:
22ఏ జాబితాపై బుధవారం అసెంబ్లీలో జరగనున్న చర్చకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. 22ఏ అంశంపై శాఖ అధికారులు ఇచ్చిన ప్రజంటేషన్‌ను పరిశీలించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై మంత్రులతో చర్చించారు.
సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, వివేక్, సీఎస్ సంజయ్‌జాజుతో పాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### నవంబర్ 19 నుంచి రాజీవ్ యువ వికాసం సాయం

రాజీవ్ యువ వికాసం పథకం కింద నవంబర్ 19 నుంచి తొలి విడత ఆర్థిక సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై సమీక్ష నిర్వహించిన ఆయన.. రూ.లక్షలోపు స్వయం ఉపాధి యూనిట్లకు తొలి విడత సాయం అందించనున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు.

### ఎస్సీ గురుకులాల్లో యాంత్రిక వంటశాలలు

ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాలతో వంటశాలలు ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందుకోసం రూ.25 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 15 రోజుల్లో కేంద్రీకృత వంటశాలల ఏర్పాటుపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

### పూర్వ విద్యార్థుల డేటాబేస్

ఎస్సీ గురుకులాల పూర్వ విద్యార్థుల సమగ్ర వివరాలతో డేటాబేస్ రూపొందించాలని సూచించారు. వారి స్థితిగతులపై సీఈఎస్ఎస్‌తో సమగ్ర అధ్యయనం చేపట్టాలని తెలిపారు. స్టడీ సర్కిళ్ల పనితీరుపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు.

### 26 ఏకలవ్య పాఠశాలలకు ప్రతిపాదనలు

26 ఏకలవ్య పాఠశాలల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దసరాకు 2.50 లక్షల కొత్త పింఛన్లు

- సెప్టెంబరు నెలాఖరులోగా క్షేత్రస్థాయి పరిశీలన
- అక్టోబరు తొలి వారంలో తుది జాబితా.. దసరా నుంచి పంపిణీ



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరా కానుకగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 9 నుంచి దరఖాస్తులు స్వీకరించగా.. సెప్టెంబరు 15 వరకు గడువు పొడిగించారు.
దరఖాస్తుదారుల ఇళ్లకు అధికారులు నేరుగా వెళ్లి కుటుంబ పరిస్థితి, ఆదాయం,అర్హతలను పరిశీలించనున్నారు. ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి.. అక్టోబరు తొలి వారంలో తుది జాబితా సిద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అర్హులకు దసరా నుంచి పింఛను సొమ్ము అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.
దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించనున్నారు. పత్రాలు అందుబాటులో లేకపోయినా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం.. అర్హత నిర్ధారణ సమయంలో వాటిని సమర్పించడం తప్పనిసరి చేసింది. ప్రస్తుతం 2.50 లక్షల పింఛన్లకే ఆమోదం లభించడంతో పూర్తి అర్హత ఉన్నవారిని ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయనున్నారు.

# 544 పోస్టుల పాత నోటిఫికేషన్ రద్దు

## నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్...త్వరలో కొత్త ప్రకటన



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి 2022లో జారీ చేసిన నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ రద్దు చేసింది. 544 పోస్టుల భర్తీకి ఇచ్చిన 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్ ఇక చెల్లుబాటు కాదని ప్రకటించింది.
ప్రస్తుత నిబంధనలు, రోస్టర్, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా త్వరలో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు కమిషన్ తెలిపింది. కొత్త ప్రకటనలో పోస్టుల సంఖ్య, అర్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు తేదీలు, ఎంపిక విధానం వంటి వివరాలు వెల్లడించనున్నారు.

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి!

- 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి
- కేవలం 'సారీ'తో సరిపెట్టిన రెవెన్యూ మంత్రి
- కాలనీలు.. అపార్ట్‌మెంట్లు.. ఇళ్లను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి
- తప్పు చేసింది ప్రభుత్వం.. శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు: కేటీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి:
22ఏ కింద లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజలు కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కోరారు.
ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామని, అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని విమర్శించారు. తప్పు చేసింది అధికారులు కాదని, ప్రభుత్వమేనని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదన్నారు.

### 'ధరణి' రక్షణ కవచం

ధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని కేటీఆర్ అన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయలేని విధంగా భద్రత ఉండేదన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్తున్నాయని ఆరోపించారు. 'ఇది భూభారతి కాదు.. భూ హారతి' అని వ్యాఖ్యానించారు. ప్రజల యాజమాన్య హక్కులను కాపాడేలా గత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

### అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి

అసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించి వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు.

### రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది

ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయన్న తమ ఆరోపణలు భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని కేటీఆర్ అన్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

### ప్రజల్లోనే ఉంటాం

ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు. సస్పెండ్ చేసినా ప్రజల్లోనే ఉంటామని, 22ఏతో పాటు ప్రజల భూముల సమస్యలను ప్రజల మధ్యకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

### పోలీసులపై నమ్మకం లేదు

22ఏ వ్యవహారంపై న్యాయ విచారణ జరిగితే అందరికీ మంచిదేనని కేటీఆర్ అన్నారు. పోలీసులపై నమ్మకం లేదని, అందుకే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నామని తెలిపారు. ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీసే చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు.
కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ.. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ ఆరోపించారు. పోలీసుల కంటే కాంగ్రెస్ కార్యకర్తలే మెరుగ్గా వ్యవహరిస్తున్నారంటూ విమర్శించారు. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కామన్ సివిల్ కోడ్‌పై ఇప్పుడే నిర్ణయం చెప్పాల్సిన అవసరం లేదని, ప్రతిపాదన వచ్చినప్పుడు పార్టీ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు.



- 'హౌసింగ్ ఫర్ ఆల్' లక్ష్యానికి పక్కా ప్రణాళిక
- 2029 నాటికి అర్హులైన ప్రతి కుటుంబానికి శాశ్వత ఇల్లు
- కేంద్ర సహకారంతో పారిశ్రామిక టౌన్‌షిప్‌లు

# 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లు పూర్తి!

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందించాలనే లక్ష్యంతో 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని సంతృప్తి స్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ శాఖపై క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, పీఎం జన్‌మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే నెలలోగా ప్రారంభించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 1.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ఆదేశించారు. డిసెంబరు 2026 నాటికి 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని నిర్దేశించారు.

### 18.72 లక్షల ఇళ్లకు మంజూరు

పీఎంఏవై 1.0, పీఎంఏవై 2.0, పీఎం జన్‌మన్ పథకాల కింద రాష్ట్రానికి 18.72 లక్షల ఇళ్లు మంజూరయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటివరకు 13.20 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో 16.11 లక్షల ఇళ్లకు గాను 11.31 లక్షలు, ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గాను 1.88 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు.
2027 డిసెంబరు నాటికి మరో 75 వేల ఇళ్లకు మంజూరు లభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు 1.50 లక్షల ఇళ్లను నిర్మాణం కోసం పైప్‌లైన్‌లోకి తీసుకురావాలని సీఎం సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన కేటాయింపులు పొందాలని ఆదేశించారు.

### ఇంటి స్థలాలపై ప్రత్యేక కార్యాచరణ


ఇంటి స్థలం లేని కుటుంబాల వాస్తవ డిమాండ్‌ను గుర్తించేందుకు ఆర్టీజీఎస్, ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల డేటాను అనుసంధానం చేసి, డూప్లికేషన్ లేకుండా అర్హులను గుర్తించాలని చంద్రబాబు సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక లబ్ధిదారుల జాబితాలను ప్రకటించి, అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం పారదర్శకంగా తుది జాబితాలు రూపొందించాలని ఆదేశించారు.
ఇప్పటికే ఉన్న లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరానికి అనుగుణంగా రెండు లేదా మూడు సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. ఖాళీ స్థలాల గుర్తింపు, అర్హులైన లబ్ధిదారులకు మ్యాపింగ్, ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోనూ సంతృప్తి స్థాయి విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు.

### కేంద్ర సహకారంతో పారిశ్రామిక టౌన్‌షిప్‌లు

కేంద్ర సహకారంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక టౌన్‌షిప్‌లను నిర్మించే అంశంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. శ్రీ సిటీ సహా వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని టౌన్‌షిప్‌ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు.
సమీక్షలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హౌసింగ్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సుద్దాలకు 'తెలంగాణ తెలుగు తేజం'

- సాహిత్య పురస్కారానికి ఎంపిక
- ఈ నెల 22న కరీంనగర్‌లో ప్రదానం



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రముఖ కవి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కింది. లిలి'బుర్ర నర్సమ్మ-లింగారెడ్డి స్మారక తెలంగాణ తెలుగు తేజం సాహిత్య పురస్కారం-2026'లిలికు ఆయన ఎంపికయ్యారు.
తెలుగు భాష, సాహిత్యానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సామాజిక జీవనాన్ని ప్రతిబింబించే రచనలతో అశోక్ తేజ ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ నెల 22న కరీంనగర్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేయనున్నారు.

# కేటీఆర్ క్షమాపణ చెప్పాలి!



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ సమాజానికి, దళితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణ చెప్పాలని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. కేటీఆర్ పీఏ,పీఆర్వోలు పోలీసులను దూషించడం, అసెంబ్లీ ప్రాంగణంలో అనుచితంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించారు. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వోలపై దాడి జరిగిందన్న ఆరోపణలను వెంకట్ ఖండించారు. పోలీసు ఉన్నతాధికారులు దాడి జరగలేదని స్పష్టం చేశారని తెలిపారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నా తాము పోలీసులను దూషించలేదన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా తన ప్రవర్తన మార్చుకోవాలని, ఆయన పీఏ,పీఆర్వోలు హద్దుల్లో ఉండి పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఢీ-10' విజేత రాజు అరెస్ట్



- లైంగిక వేధింపుల ఆరోపణలు.. సినిమా అవకాశాల పేరుతో మోసం
- ఫిర్యాదుతో కేసు.. కోర్టు రిమాండ్

హైదరాబాద్, నేటిధాత్రి:
'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగికంగా వేధించడంతో పాటు సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.
ఈ నెల 9న యువతి ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు. ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ 'నమూనా అసెంబ్లీ'

- రేవంత్ సర్కారుపై తలసాని వ్యంగ్యాస్త్రాలు
- 100 రోజుల హామీల అమలుపై చురకలు

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్‌కు నిరసనగా తెలంగాణ భవన్‌లో శనివారం 'నమూనా అసెంబ్లీ' నిర్వహించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు స్పీకర్‌గా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యమంత్రి పాత్రలో వ్యవహరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని తలసాని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన అంశంతో పాటు కాంగ్రెస్ 100 రోజుల హామీల అమలుపైనా ఎద్దేవా చేశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల వ్యవహారం, కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలు నిరసన తెలిపారు.



# 1,000 days of unchallenged Congress governance under Revanth's leadership



The people's government, forging ahead with a robust goal to transform Telangana into a one-trillion-dollar economy, is setting new records in the industrial sector. International investments are pouring into the state, driven by Chief Minister Anumula Revanth Reddy's personal visits to London, the USA, and Davos, as well as the transparent policies he has championed. Today, Telangana stands as a leader in the country, serving as a trusted destination for global investors. Thanks to the implementation of highly business-friendly policies, investments worth ₹1.29 lakh crore have flowed into the state through the TG-iPASS system, creating new job opportunities for over 78,000 young people. Furthermore, historic Memorandums of Understanding (MoUs) worth ₹5.75 lakh crore were signed with major domestic and international corporations during the prestigious 'Telangana Global Rising Summit' organized by the government. Global e-commerce and cloud giant Amazon has announced an additional investment of $7 billion (over ₹60,000 crore) to expand its infrastructure in Telangana and has rapidly commenced operations. Expressing confidence in the world-class 'Bharat Future City' project, the Trump Media and Technology Group made a significant announcement regarding plans to invest a massive ₹1 lakh crore in Telangana over the coming decade. Driven by continuous government support, Telangana's IT exports are projected to reach a record ₹3.97 lakh crore by 2025-26, while direct employment in the IT sector has surpassed the 12.14 lakh mark. The availability of world-class infrastructure has led to the establishment of over 355 Global Capability Centers (GCCs) in the BFSI and Life Sciences sectors in Hyderabad. In 2026 alone, another 40 international companies selected Hyderabad as their destination of choice. In addition to introducing a new 'Life Sciences Policy-2026' to foster growth in the pharma and healthcare sectors, the government is attracting investments by offering substantial incentives for green energy and electric vehicle (EV) manufacturing, with a focus on environmental sustainability. While continuing the industry-friendly policies of previous administrations, Chief Minister Revanth Reddy has further streamlined the system and instilled complete confidence among investors. The Revanth government has demonstrated remarkable determination by translating over 40 percent of the investment proposals secured in the last 1,000 days into actual projects on the ground, rather than limiting them to mere agreements. Industrial circles have showered praise on the duo of Chief Minister Revanth Reddy and IT & Industries Minister Duddilla Sridhar Babu for positioning Telangana at the forefront of the industrial sector and enabling it to compete globally.

Whether Revanth Reddy qualifies as a "mass leader" is a subject of great interest and debate among political analysts; there are two sides to this argument. Although the Congress is a national party with a solid foundation, Revanth Reddy has currently emerged as its main pillar and a leader with undeniable mass appeal in Telangana. At present, there is no other alternative leader within the Telangana Congress who matches his aggressive style and ability to draw large crowds. Revanth Reddy's fighting spirit and strategic acumen played a pivotal role in bringing an end to ten years of BRS rule. His unique style allows him to effectively counter formidable opponents like KCR, KTR, and a resurgent BJP. He has successfully united the party, bringing together long-standing senior factions and managing internal dissent through his firm leadership. Without him, there is a risk that factional infighting could resurface and weaken the party. However, the Congress is not a regional party dependent on a single individual; it boasts a history spanning decades and possesses a strong cadre and vote bank in every village. Beyond Revanth Reddy, the party has highly experienced senior leaders with clean reputations—such as Bhatti Vikramarka, Uttam Kumar Reddy, Ponguleti Srinivas Reddy, and Duddilla Sridhar Babu—who are capable of leading the party collectively. The support of the Congress high command (Rahul Gandhi and Mallikarjun Kharge) and the welfare-oriented decisions they take serve as a protective shield for the party. In essence, while the Congress party would not vanish entirely without Revanth Reddy, retaining power in Telangana and effectively countering opponents would become extremely difficult. In the current scenario, Revanth Reddy acts as the 'engine' of the Telangana Congress; without him, although the party might survive, its momentum and political grip would likely diminish significantly.

**The Challenge Before Revanth**

Ever since the Congress came to power in Telangana, a turf war has been playing out between the 'original Congress' faction and the 'migrant Congress' faction. Veteran leaders often identify themselves as loyalists of the 'authentic' or 'original' Congress. Meanwhile, internal dissent is brewing over the high priority Revanth Reddy reportedly accords to MLAs and leaders who have joined from the TDP and BRS. Senior leaders from various constituencies have frequently complained to the high command regarding recent cabinet reshuffles and unilateral decision-making within the party. The influx of MLAs from other parties, coupled with the efforts of veteran Congress leaders to safeguard their own standing, has created confusion among the grassroots cadre. Revanth Reddy faces the daunting task of reconciling these two factions. To successfully navigate the upcoming local body elections and other political challenges, it is crucial for the Congress party to forge a 'collective leadership' that combines the experience of veteran leaders with the aggressive drive of leaders who have joined from other parties.

**"The Congress High Command's Blue-Eyed Boy"**

Telangana Chief Minister Revanth Reddy enjoys immense and unwavering support from the Congress leadership. Having steered the party to victory in the state and successfully completed 1,000 days of "people's governance," his standing with the party's top brass in Delhi has strengthened significantly. A key reason for the high command's preference for Revanth Reddy is his extremely close rapport with senior leader Rahul Gandhi; political circles widely believe that Gandhi consults directly with him on critical state matters. Revanth Reddy has openly declared on multiple occasions that his ultimate goal is to see Rahul Gandhi become the Prime Minister of India. This loyalty has earned him immense goodwill with the leadership. The high command has also been impressed by the way he handles the occasional friction between veteran and new leaders within the state unit. For instance, when controversies involving key figures like Minister Konda Surekha arose recently, he resolved the issues in his own distinctive style while upholding the party line. The High Command firmly believes that there is no alternative to Revanth's leadership if the Congress is to be brought to power in the state for a second consecutive term and if opposition strategies are to be thwarted. It appears that the Congress leadership (Mallikarjun Kharge and KC Venugopal) has given Revanth Reddy a 'free hand' regarding the filling of vacancies in the Telangana cabinet and the reallocation of portfolios. Although many MLAs are lobbying in Delhi for ministerial posts, the High Command is inclined to favor the reports submitted by Revanth Reddy. After Karnataka, Telangana stands as the strongest pillar of support for the national Congress leadership in the South. The High Command is highly impressed by the aggressive stance Revanth Reddy has adopted in robustly challenging the policies of the BJP-NDA government at the Centre and confronting Prime Minister Modi on behalf of the southern states. This is why even the opposition criticizes Revanth Reddy as the "Congress High Command's blue-eyed boy." Despite the presence of senior factions within the Telangana Congress—led by figures like Bhatti Vikramarka and Uttam Kumar Reddy—Revanth Reddy's word currently prevails as the final word for the leadership. This backing from the 'Delhi leadership' also underpins Revanth Reddy's confident assertions that he will remain the Chief Minister of Telangana until 2034.


# నిమజ్జనం వరకు "రోడ్డు" పూర్తయ్యేనా?

**•పట్టించుకునే ప్రజాప్రతినిధులే కరువా?**

**•కార్పొరేటర్ల పదవీకాలం పూర్తి.. స్థానిక సమస్యలపై ప్రశ్నించేదెవరు?**

**•సి.కె.ఎం. కాలేజీ వద్ద కొనసాగుతున్న బ్రిడ్జి పనులు**

**•భారీ వినాయక విగ్రహాల తరలింపుపై భక్తుల్లో ఆందోళన!!**



వరంగల్, నేటిధాత్రి:
వినాయక నిమజ్జనోత్సవాలు సమీపిస్తున్న దేశాయిపేట సి.కె.ఎం. కాలేజీ సమీపంలోని చిన్న వడ్డేపల్లి చెరువు బ్రిడ్జి వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలు ఈ మార్గం గుండా తరలించే అవకాశం ఉండటంతో, నిమజ్జనోత్సవాల నాటికి రోడ్డు పనులు పూర్తవుతాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వరంగల్ నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వినాయక విగ్రహాలను చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేస్తుంటారు. అయితే కొందరు మండపాల నిర్వాహకులు ఐదో రోజునే నిమజ్జనం నిర్వహించనుండటంతో ఈ మార్గంలో భారీ విగ్రహాలు, వాహనాల రాకపోకలు ప్రారంభం కానున్నాయి. దీంతో రోడ్డు పనులు పూర్తికాకపోతే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

**బ్రిడ్జిపై పెరిగిన రోడ్డు ఎత్తు?**

బ్రిడ్జిపై రోడ్డు మార్గం ఎక్కువగా ఎత్తు పెరిగి ఉండటంతో భారీ వినాయక విగ్రహాలను తరలించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరమవుతున్నాయి. విగ్రహాలు, వాహనాలు సురక్షితంగా వెళ్లేలా రోడ్డు మార్గాన్ని సరిచేసి, అవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**కార్పొరేటర్ల పదవీకాలం పూర్తి.. పట్టించుకునేదెవరు?**

ఇదిలా ఉండగా, నగర కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవడంతో స్థానిక సమస్యలను ప్రజల తరఫున అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి చేసే ప్రజాప్రతినిధులు లేకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులే లేకపోతే.. సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వినాయక నిమజ్జనానికి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బ్రిడ్జి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. భారీ విగ్రహాల తరలింపుతో పాటు భక్తులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన మార్గాన్ని సురక్షితంగా సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిమజ్జనం నాటికి రోడ్డు సిద్ధమవుతుందా? లేక అసంపూర్తి పనులతోనే భారీ విగ్రహాలను తరలించాల్సి వస్తుందా? అన్నది వేచి చూడాలి..

# చీరలతో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు!

**5 వేల కొత్త చీరలతో భారీ వినాయక విగ్రహం**



**•16 అడుగుల వెడల్పు.. 32 అడుగుల ఎత్తు**

**•నాలుగు రోజుల పాటు రేయింబవళ్లు శ్రమించిన కళాకారులు**

**•సుమారు రూ.20 లక్షల వ్యయంతో రూపకల్పన**

**•వరంగల్‌లోనే కాదు.. తెలంగాణలోనే తొలిసారిగా వినూత్న ప్రయోగం!**

వరంగల్, నేటిధాత్రి:
వినాయక చవితి వేడుకల్లో ప్రతి ఏటా వినూత్నతకు పెద్దపీట వేస్తున్న శ్రీ సిద్ధి విఘ్నేశ్వర కమిటీ ఈసారి సరికొత్త ఆలోచనకు రూపమిచ్చింది. వేలాది కొత్త చీరలతో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకుంటోంది. సుమారు 5 వేల కొత్త చీరలను ఉపయోగించి రూపొందించిన ఈ విగ్రహం నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**32 అడుగుల ఎత్తులో..**

చీరలతో రూపొందించిన వినాయక విగ్రహం సుమారు 16 అడుగుల వెడల్పు, 32 అడుగుల ఎత్తు కలిగి ఉంది. విగ్రహం తయారీకి దాదాపు రూ.20 లక్షల వరకు ఖర్చయినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రత్యేక నైపుణ్యంతో చీరలను అమర్చి విగ్రహానికి రూపాన్ని తీసుకురావడం విశేషం.

**నాలుగు రోజుల పాటు రేయింబవళ్లు..**

విగ్రహం రూపకల్పన కోసం సుమారు నాలుగు రోజుల పాటు కళాకారులు, కమిటీ సభ్యులు రాత్రింబవళ్లు శ్రమించారు. ఒక్కో చీరను ప్రత్యేకంగా అమర్చుతూ విగ్రహానికి తుది రూపం తీసుకొచ్చారు. కొత్త చీరలతో ఇంత భారీ స్థాయిలో వినాయక విగ్రహాన్ని రూపొందించడం వరంగల్‌లోనే కాకుండా తెలంగాణలోనే తొలిసారిగా చేపట్టిన వినూత్న ప్రయత్నంగా కమిటీ పేర్కొంది.

**ఏటా ఓ ప్రత్యేక రూపం..**

శ్రీ సిద్ధి విఘ్నేశ్వర కమిటీ ప్రతి సంవత్సరం వినాయకుడిని ఒక్కో ప్రత్యేక రూపంలో రూపొందిస్తూ భక్తులను ఆకట్టుకుంటోంది. ఈసారి చీరలతో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తమ ప్రత్యేకతను చాటుకుంది.

**వరంగల్ జేపీఎన్ రోడ్డులో ప్రత్యేక ఆకర్షణ**

వరంగల్ జేపీఎన్ రోడ్డులోని వైభవలక్ష్మి షాపింగ్ మాల్ ఎదురుగా ఈ భారీ చీరల వినాయకుడిని ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని చూసేందుకు భక్తులు, నగరవాసులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వినాయకుడి ప్రత్యేక అలంకరణ, భారీ ఆకృతి చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# అంబేడ్కర్‌ను కల్పిత నాయకుడంటే ఊరుకోం!




**•హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి •పుస్తక విడుదలను అడ్డుకోవాలి**

**•వెనక నుంచి బీజేపీ ప్రోత్సహిస్తోంది.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆరోపణ**

హనుమకొండ, నేటిధాత్రి:
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కల్పిత నాయకుడిగా పేర్కొంటూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. హమారా ప్రసాద్‌ను వెనక నుంచి బీజేపీ ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. సెప్టెంబర్ 18న పుస్తకాన్ని విడుదల చేయనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ, డీజీపీ వెంటనే స్పందించి పుస్తక విడుదలను అడ్డుకోవాలని కోరారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో బండి అశోక్, చుంచు రాజేందర్, మాదాసి సురేష్‌ల నేతృత్వంలో హనుమకొండ అంబేడ్కర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ.. అంబేడ్కర్‌ను అవమానించే విధంగా పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అవమానిస్తే అరెస్ట్ చేసేలా ప్రత్యేక చట్టం**

అంబేడ్కర్‌ను ఎవరైనా అవమానించినా, కించపరిచే వ్యాఖ్యలు చేసినా వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేలా పార్లమెంటులో ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డాక్టర్ రామకృష్ణ కోరారు. అవసరమైతే భారతీయ న్యాయ సంహితలో తగిన సవరణలు చేసి అంబేడ్కర్ గౌరవాన్ని కాపాడేలా కఠినమైన చట్టపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

**అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానాలు చేయాలి**

అంబేడ్కర్‌ను అవమానించే వ్యాఖ్యలు, చర్యలను ఖండిస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలు తీర్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్‌ను కించపరిచే వారిపై చట్టప్రకారం తక్షణమే చర్యలు తీసుకుని, నేరం రుజువైతే కఠిన శిక్షలు పడేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆయా రాష్ట్రాల శాసనసభలు తీర్మానాలు చేసి కేంద్రానికి సిఫారసులు పంపాలని విజ్ఞప్తి చేశారు.

**కేంద్రం మార్గదర్శకాలు జారీ చేయాలి**

అంబేడ్కర్‌ను అవమానించే ఘటనలపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని రామకృష్ణ కోరారు. ఈ మేరకు కేంద్రం వెంటనే అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే దళిత, బహుజన సమాజం చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు.

**ఎస్సీ, ఎస్టీ, బహుజన ఎమ్మెల్యేలు స్పందించాలి**

హమారా ప్రసాద్ అరెస్టుకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బహుజన ఎమ్మెల్యేలు స్పందించి డిమాండ్ చేయాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. పుస్తక విడుదలను నిలిపివేసి, హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో సింగారపు రవి ప్రసాద్, కాదరి కుమార్, కొండ్రు నర్సింగరావు, జోరిక రమేష్, ఆరూరి శాంబయ్య, మాదిగ హక్కుల దండోరా వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నరేష్, కేడ్ల ప్రసాద్, మాజీ డీఎస్పీ నర్సయ్య, దొంతు రమేష్, శ్రీనివాస్ దండ్రే, రాంమూర్తి, స్వామి, ప్రభాకర్, జగపతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సర్వతోముఖాభివృద్ధికి వీబీజీఆర్‌ఏంజీ నిధులే ఆధారం!



**•మౌలిక వసతుల కల్పనకు నిధులు ఎంతో కీలకం**


**•ఇంకుడు గుంతల పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**



వర్ధన్నపేట, నేటిధాత్రి:
గ్రామ సర్వతోముఖాభివృద్ధికి వీబీజీఆర్‌ఏంజీ నిధులు కీలకమని సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ అన్నారు. నల్లబెల్లిలో మంగళవారం ఆమె అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. వర్ధన్నపేట మండల ఏపీవో నిధులు, పనుల గుర్తింపు, కేటాయింపుపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి నిధులను సమర్థంగా వినియోగిస్తామని సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం, పాఠశాల వద్ద ఇంకుడు గుంతల పనులను ప్రారంభించారు. ఉపసర్పంచ్ మేకల దేవేందర్, పంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్, సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తీవ్ర డెంగ్యూతో ప్రాణపాయ స్థితిలో బీఆర్ఎస్ కార్యకర్త కుమారుడు:

- ఆదుకోవాలని కేటీఆర్ కు, పార్టీ శ్రేణులకు షేక్ ఉద్దండు వేడుకోలు...
- ఫోన్ పే నెంబర్: **9705553919** పేరు: షేక్ ఉద్దండు...




**కోదాడ, నేటిధాత్రి:** డెంగ్యూ జ్వరం ఒక పేద కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. కోదాడ మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన స్థానిక కాపురస్తుడు బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు చిన్న కుమారుడు షేక్ మహీద్ (14) ప్రస్తుతం ప్రాణాప్రాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. తీవ్రమైన డెంగ్యూ జ్వరం కారణంగా మెదడు ఇన్ఫెక్షన్ సూకడంతో ప్రస్తుతం హైదరాబాద్ బేగంపేటలోని కిమ్స్ ఆసుపత్రిలో అపస్మారక స్థితిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు. కేటీఆర్ సహాయం కోసం ఎదురుచూపులు: మహీద్ కుటుంబం అత్యంత పేద కుటుంబం కావడంతో ఆసుపత్రి ఖర్చులు భరించడం వారికి భారమైంది. రోజురోజుకు పెరుగుతున్న వైద్య ఖర్చులను తట్టుకోలేక ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. నిరుపేదల వైద్యానికి ఎల్లప్పుడు అండగా నిలిచే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ (కల్వకుంట్ల తారక రామారావు) స్పందించి తమ



కుమారుడి వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ లేదా పార్టీ తరఫున ఎల్ఓసి అందించి ప్రాణాలు నిలబెట్టాలని ఆ కుటుంబం చేతులు జోడించి వేడుకుంటుంది. కదిలి రావాలని కోదాడ బీఆర్ఎస్ శ్రేణులకు విజ్ఞప్తి: పార్టీ కోసం నిరంతరం కష్టపడి ఒక తోటి కార్యకర్త కుటుంబం ఇంతటి కష్టంలో ఉంటే చూస్తూ ఊరుకోవద్దని బాధితుడు షేక్ ఉద్దండు కన్నీటితో విజ్ఞప్తి చేస్తున్నారు. కోదాడ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించి తమ కుమారుడిని బతికించుకోవాలని కోరుతున్నారు. కోదాడ గులాబీ శ్రేణులు అంత ఏకమై ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు. ఆర్థిక సహాయం చేయాలనుకునే దాతలు కోసం: చిరుప్రాయంలోనే మృత్యువుతో పోరాడుతున్న 14 ఏళ్ల మహిద్ ప్రాణాలు కాపాడేందుకు దాతలు స్నేహితులు, పార్టీ నాయకులు ముందుకు రావాలని కోరుతున్నారు.

## హమారా ప్రసాద్ పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

- అనుచిత వాక్యాలు చేసిన వారిని పదవుల నుండి బర్తరఫ్ చేయాలి.
- అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కల్పిత నాయకుడు అని పుస్తకం రాసి అవమాన పరిచిన దానికి మరియు దళిత అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన దానికి నిరసనగా అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూల మాల వేసి నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్బంగా అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యలి మాట్లాడుతూ భారత దేశంలో దాదాపు 70 కోట్ల ప్రజల ఆరాధ్య దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారని కల్పిత నాయకుడు అని అవమానిస్తూ పుస్తకం రాసిన దానిని నిషేధిస్తూ హమారా ప్రసాద్ ను చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే తెలంగాణ రాష్ట్ర శాసన సభలో దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసి అవమాన పరిచిన తాత మధు నవీన్ రెడ్డిలను చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని ఎమ్మెల్సీపదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం లో హక్కులు రిజర్వేషన్లు ఓటు హక్కుతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి సంబంధించినవి కల్పించారని వాటి వలన ప్రజలు నాటి నుండి నేటి వరకు అన్నీ రంగాలలో ఫలాలను పొందుతూ స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కల్పిత నాయకుడు కాదు ప్రపంచ మేధావి అన్నారు. మనువాద భావజాల శక్తులు ఎవరైన బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని, రాజ్యాంగాన్ని మరియు దళిత సామజిక వర్గాల జోలికి వాస్తే దళితుల సత్తా ఏంటో చూపెడుతామన్నారు. దేశ ప్రజల బావి తరాల భవిష్యత్ కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామారా ప్రసాద్ కుమార్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని పుస్తకాన్ని నిషేదించాలని, మరియు దళిత స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన తాత మధు నవీన్ రెడ్డిలను పదవుల నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్ మండల నాయకులు గడ్డం సదానందం చిలుముల చేరాలు గోల్కొండ సతీష్ రాజమౌళి తది తరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా తిరుపతి ఎన్నిక.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రానికి చెందిన.. డాక్టర్ కనకం తిరుపతిని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర (రిజిస్టర్డ్ ) 71/2026, అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో డాక్టర్ కనకం తిరుపతికి నియామక పత్రం అందజేశారు, రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ కనకం తిరుపతి విద్యార్థి ఉద్యమ నాయకుడిగా,ఉస్మానియా యూనివర్సిటీ లో అనేకమంది విద్యార్థి నాయకులతో కలిసి రాజీలేని పోరాటం చేశారన్నారు,కనకం తిరుపతి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు "తెలంగాణ ఉద్యమకారులను" గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని.., గుర్తించి, వారికి సరైన న్యాయం చేయాలని, ఉద్యమకారులకు, "గుర్తింపు కార్డులు" "పెన్షన్", "ఇండ్ల పట్టాలు", "హెల్త్ కార్డులు", "ఉచిత బస్సు సౌకర్యం" కల్పించాలని కోరారు, ఈ సందర్భంగా తిరుపతి తన నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు "కనకం కుమార స్వామి"కి అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు "చిలివేరు రమేష్"కి. ఓరుగంటి ఆనంద్ కి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన మంత్రి గడ్డం వివేక్..



- షేర్ ది విజన్ సంస్థను అభినందించిన మంత్రి వివేక్ ...
- విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలి..
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రోత్సాహం అవసరమని రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్, పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.షేర్ ది విజన్ ఫౌండేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడి వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.పాఠశాల విద్య భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక రంగాల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చన్నారు.ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో సేవా సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని మంత్రి అన్నారు. గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్య, వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, జిల్లా కార్యదర్శి గోపతి బానేష్,పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల వేణు,కౌన్సిలర్లు,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, షేర్ ది విజన్ ఫౌండేషన్ ప్రతినిధి వి. నారాయణ, ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బాలానగర్ లో.. కార్మిక చట్టాల ఉల్లంఘన




- యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని ఆరోపణలు!
- ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికుల విజ్ఞప్తి.....

**జడ్చర్ల, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలోని ఎంఎస్ ఆమ్స్‌ప్రో లైఫ్‌సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (సర్వే నంబర్ 631/ఏ1) పరిశ్రమలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. పరిశ్రమ యాజమాన్యం ఈఎస్ఐ, ఈపీఎఫ్ వంటి కార్మిక సంక్షేమ ప్రయోజనాలను కల్పించకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు.పరిశ్రమలో గత నాలుగైదేళ్లుగా జనరల్ షిఫ్ట్‌లో సుమారు 150 మంది, ఇతర షిఫ్టుల్లో మరో 40 మంది వరకు కార్మికులు పనిచేస్తున్నట్లు తెలిపారు. వారికి ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా, కనీస వేతనాలు చెల్లించకుండా పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలను ప్రశ్నిస్తే ఉద్యోగం నుంచి తొలగిస్తామని యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతోందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అంతేకాకుండా పరిశ్రమపై ఏ కార్మికుడు ప్రశ్నించినా, మరుసటి రోజున అతని ఉద్యోగం ఉండదని బెదిరిస్తున్నారని తెలిపారు. పరిశ్రమలో ప్రమాదం జరిగితే కార్మికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై లేబర్ కార్యాలయం నుంచి ఆర్టీఐ ద్వారా సమాచారం కోరగా, ఆ పరిశ్రమ లేబర్ కార్యాలయంలో నమోదు కాలేదని సమాచారం అందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున పరిశ్రమలో కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాల అమలుపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కలెక్టర్‌ను కోరారు.


## విద్యుత్ షాక్‌కు పాలేరు బలి..మల్లక్కపేటలో విషాదం



**పరకాల, నేటిధాత్రి:** వ్యవసాయ పొలంలో మోటార్ ఆన్ చేసేందుకు వెళ్లిన రాసమల్ల కుమారస్వామి (45)విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పరకాల మండలం మలక్‌పేటలో మంగళవారం చోటుచేసుకుంది.మల్లక్కపేట హనుమాన్ దేవాలయం సమీపంలోని పొలంలో ఈ ప్రమాదం జరిగింది.మాదారం శివారు రైతు పిట్ట సమ్మయ్య వద్ద పాలేరుగా పనిచేస్తున్న కుమారస్వామి మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఘటనాస్థలికి చేరుకోగా అప్పటికే మృతి చెందాడు.మృతుడికి భార్య,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న కుమారస్వామి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.వ్యవసాయ పొలాల్లో విద్యుత్ పరికరాల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసులు ఘటనపై వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ముంపు ముప్పు సమ స్య తీరేనా!

- ముంపుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు...
- ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ లేక అవస్థలు...



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో వర్షాకాలం వచ్చిందంటే ఎస్సీ కాలనీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సరైన రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతున్నదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటితో పాటు తేళ్లు, పాము లు ఇళ్లలోకి వస్తుండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవించాల్సిన పరిస్థితి నెలకొంది.గత కొన్ని సంవత్సరాలుగా తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇవ్వడం తప్ప, ఆ తర్వాత పట్టించుకునే వారు లేరని వారు ప్రజలుఆవేదన వ్యక్తం చేశారు.బొమ్మకంటి అజయ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన ఇంటి వెనుక వర్షపు నీరు నిలిచిపోవడంతో ఇల్లు పూర్తిగా తడిసి, గోడలు నాని పెచ్చులు ఊడిపోతు న్నాయని తెలిపారు. ప్రస్తుతం ఇల్లు కూలిపోయే పరిస్థితికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నిలిచిన నీటిలో కొంతమంది పడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు.గతంలో వర్షపు నీరు ఏ విధంగా ప్రవహిం చేదో, అదే విధంగా సహజ నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా కాలువలను ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని కోరారు.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాలనీని పరిశీలించి, డ్రైనే జీ కాలువలు, రోడ్డు సౌక ర్యం కల్పించి ముంపు సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.తమ ఇళ్లు దెబ్బతిని ప్రమాదకర పరిస్థితిలో ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. గ్రామ ప్రజలు కూడా సమస్య తీవ్రతను అర్థం చేసుకుని తమకు సహకరించాలని కోరడమైనది

## కోదాడలో ఇంజనీర్లకు ఎల్ హెచ్ పిఎస్ నాయకులు ఘన సన్మానం.



**కోదాడ, నేటిధాత్రి:** ఇంజనీర్స్ డే సందర్భంగా కోదాడ డివిజనల్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులను ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి లావుడియా కోటియా నాయక్, 8వ వార్డు కౌన్సిలర్ రామిశెట్టి ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖ డీఈ బర్మావత్ పంతుల్య నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఇరిగేషన్ శాఖ ఏఈఈ. నాగ ప్రియాంక, ఏఈలు భరత్, అఖిల్ లను కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు భూక్య రవి నాయక్, భూక్యా చంద్రశేఖర్, రమేష్, ఖలీల్ మరియు తదితరులు గిరిజన నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అవమానిస్తే సహించం హమారా ప్రసాద్ పుస్తకాన్ని అడ్డుకుంటాం : మంగళపల్లి శ్రీనివాస్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే, రచనలు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని, తీవ్రంగా ప్రతిఘటిస్తామని డా.బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు.హమారా ప్రసాద్ రచించిన "కల్పిత నాయకుడు" అనే పుస్తకంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాతలు రాశారని, ఈ పుస్తక విడుదలను అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వాదులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి తమ నిరసనను తెలిపారు.

**దేశద్రోహి హమారా ప్రసాద్ పై కేసు పెట్టాలి....** భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ "కల్పిత రాజ్యాంగం" పేరుతో పుస్తకం రాసిన హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి, ఆ పుస్తకాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. ఇది కోట్లాది మంది అంబేద్కర్ అభిమానుల మనోభావాలను దెబ్బతీసే చర్య అన్నారు.

**స్పీకర్ ను అవమానించిన ఎమ్మెల్సీలపై అట్రాసిటీ కేసు పెట్టాలి...** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ లు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక దళిత స్పీకర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారి ఎమ్మెల్సీ పదవుల నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద సాంబయ్య, బండారి రాజు, బండారు రమేష్, క్యాత రాజు రమేష్, అంతడుపుల సారంగపాణి, బండారి కుమార్, హర్ష మహేష్, గుడిమల్ల రమేష్, బండారి బాబు, మంగళపల్లి సుదర్శన్, బండారి శంకర్, మొకిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా వినాయక ప్రతిష్ట సందడి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే చిన్నారులు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల చిన్నారుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఎం జె పి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మామిడి తోరణాలు, రంగురంగుల అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.వినాయక ప్రతిష్ట సందర్భంగా చిన్నారుల్లో ఎంతో ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది. "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు చేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ.ఐ.కె.ఎం.ఎస్. జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఆలేరులో బైక్ ర్యాలీ -- మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ...
- ఏ రైతాంగాన్ని సమీకరించి, రైతుల సమస్యలపై దేశవ్యాప్త పోరాటాలను మరింత ఉధృతం చేయడానికి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా అధ్యక్ష కారుదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ లు పిలుపునిచ్చారు.






**యాదాద్రి, నేటిధాత్రి:** మహాసభల జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ఆలేరులో ఏ.ఐ.కె.ఎం.ఎస్. ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ మాట్లాడుతూ.. దేశంలో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో రైతుల హక్కుల కోసం జరిగే పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, అప్పుల భారం వంటి సమస్యలు రైతాంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దేశవ్యాప్తంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను నిర్మించడమే లక్ష్యంగా ఏ.ఐ.కె.ఎం.ఎస్. పనిచేస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో జరగనున్న జాతీయ మహాసభలు భవిష్యత్ రైతాంగ పోరాటాలకు దిశానిర్దేశం చేసే కీలక వేదికగా నిలుస్తాయని అన్నారు. జాతీయ మహాసభల పిలుపును గ్రామగ్రామానికి తీసుకెళ్లేందుకు ఆలేరు ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. బైక్ ర్యాలీ ద్వారా ప్రజలకు మహాసభల సందేశాన్ని చేరవేయడంతో పాటు, పోస్టర్లను ఆవిష్కరించి మహాసభల ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, యువత, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో జాతీయ మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఇక్కిరి సహదేవ్, సహాయ కార్యదర్శి మామిడాల బాలమల్లేష్, తమ్మడి అంజయ్య, పాకాల సరిత, రాఘవ రెడ్డి, గోపాల్ రెడ్డి, మేకల వెంకటేష్, మార్కొండయ్య , పాకాల నరేష్, బాల్ రెడ్డి,ఇక్కిరి శ్రీనివాస్, గడ్డం మంకన్న, మురళి, కుమార్, అంజిరెడ్డి, భూష శ్రీశైలం, బాలయ్య, రామ చంద్రయ్య, మశయ్య, ఆర్.ఉదయ్, పాల్గొన్నారు.

## విలీన పోరాట చరిత్రను మరుగున పడనివ్వం

- పరకాల అమరవీరుల పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి...
- బీజేపీ రాష్ట్ర నాయకులు డా.సిరంజి సంతోష్ కుమార్...
- సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి...



**పరకాల, నేటిధాత్రి:** హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డా.సిరంజి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయడంతో పాటు,హైదరాబాద్ విలీన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో పొందుపరచాలని కోరారు.1948లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని తెలిపారు.సెప్టెంబర్ 17 కేవలం ఒక తేదీ కాదని,హైదరాబాద్ భారతదేశంలో అంతర్భాగంగా మారిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు.

**గత ప్రభుత్వాల నిర్లక్ష్యం చరిత్రకు అన్యాయం....** సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడంలో



గత కాంగ్రెస్ ప్రభుత్వాలతో పాటు టీఆర్ఎస్,బీఆర్ఎస్ ప్రభుత్వాలు కూడా నిర్లక్ష్యం చేశాయని డా.సిరంజి సంతోష్ కుమార్ ఆరోపించారు.రాజకీయ లాభనష్టాలను పక్కనపెట్టి చారిత్రక వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.చరిత్రను రాజకీయ కోణంలో కాకుండా వాస్తవాల ఆధారంగా భావితరాలకు అందించాలని సూచించారు.సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించి,హైదరాబాద్ విలీన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**పరకాల అమరవీరుల త్యాగాలకు ప్రతీక....** హైదరాబాద్ సంస్థానం విలీన పోరాటంలో పరకాలకు ప్రత్యేక చారిత్రక స్థానం ఉందని ఆయన అన్నారు.జాతీయ జెండా ఎగురవేసేందుకు ముందుకు వచ్చిన ప్రజలపై నిజాం,రజాకార్ల బలగాలు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు.పరకాల అమరవీరుల త్యాగాలు,వారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు.వారి పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భావితరాలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సెప్టెంబర్ 17....** ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా సెప్టెంబర్ 17న బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలను ఎగురవేసి హైదరాబాద్ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాయని డా.సిరంజి సంతోష్ కుమార్ తెలిపారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం కూడా అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించి సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు



నర్సంపేట, నేటిధాత్రి: బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన నర్సంపేట లోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాలలో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు సందర్భంగా క్లే ఐడల్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించే విధంగా మట్టి గణపతిని పూజించాలని తెలియజేశారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి



మల్లంపల్లి, నేటిధాత్రి: సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలంటూ, మల్లంపల్లి మండలంలో ప్రభుత్వ ఉత్సవాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరుతూ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైరాని మహేందర్ ఆధ్వర్యంలో మల్లంపల్లి డిప్యూటీ ఎంఆర్ఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బైరాని మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత ఉంది. తెలంగాణ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేసే విధంగా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని కోరారు. మల్లంపల్లి మండలంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, తెలంగాణ చరిత్ర, పోరాటం, త్యాగాలను ప్రజలకు మరియు యువతకు తెలియజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండి బాబు,మండల ప్రధాన కార్యదర్శి ఎండిగా రాజు,మండల కార్యదర్శి పోతురాజు సంపత్,బయ్యా రాజేందర్, గుగులోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



నర్సంపేట, నేటిధాత్రి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారధి మాట్లాడుతూ.. 1936 ఆగస్టు 12న లక్నోలో ఆవిర్భవించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య స్వాతంత్య్ర పోరాటం నుంచి నేటి విద్యా హక్కుల ఉద్యమాల వరకు విద్యార్థుల పక్షాన 90 ఏళ్లుగా పోరాడుతోందన్నారు. 'చదువు--పోరాటం' నినాదంతో శాంతి, పురోగతి, శాస్త్రీయ సామ్యవాదం లక్ష్యాలతో పనిచేస్తోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం--2020తో విద్య మరింత వ్యాపారమయంగా మారుతోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.విద్యకు కేటాయించే బడ్జెట్‌ను స్థూల దేశీయోత్పత్తిలో 10 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, రుసుముల తిరిగి చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కాకతీయ విశ్వవిద్యాలయంతో పాటు అన్ని విశ్వవిద్యాలయాల్లో వసతి గృహాల సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. ఖాళీగా ఉన్న 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ కార్యదర్శి వేముల శ్రీకాంత్, ఈశ్వర, శివకుమార్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోబోటిక్స్ కార్యశాల గోడపత్రిక ఆవిష్కరణ



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16న నిర్వహించనున్న ఒకరోజు రోబోటిక్స్ కార్యశాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ పర్యవేక్షణలో హైదరాబాద్‌కు చెందిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ సహకారంతో ఈ కార్యశాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ.. ప్రస్తుత సాంకేతిక యుగంలో రోబోటిక్స్‌పై అవగాహన విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి కార్యశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో రోబోటిక్స్‌పై ఆసక్తి పెంపొందించుకొని ఉన్నత విద్య, పరిశోధన, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ జైన సాంకేతికతలను మాట్లాడుతూ.. ఈ ఏడాది కళాశాలలో పాల్గొనేందుకు 30 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి రోబోటిక్స్ ప్రాథమిక అంశాలు, వివిధ రోబోటిక్ ప్రయోగాలు, సాంకేతిక అనువర్తనాలపై శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.గతంలో కళాశాలలో రోబోటిక్స్ శిక్షణ పొందిన విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని కళాశాలకే పరిమితం చేయకుండా కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విద్యార్థులతో కలిసి సమీపంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన, శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమాలను కొనసాగించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఐదురోజుల కార్యశాల నిర్వహించనున్న కార్యశాల ద్వారా కొత్తగా ఎంపికయ్యే విద్యార్థులను రోబోటిక్స్‌లో తీర్చిదిద్ది, భవిష్యత్తులో ఇతర విద్యార్థులకు శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యశాలకు సంబంధించిన ఏర్పాట్లను భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు పర్యవేక్షించారు.

# నర్సాగౌడ్‌ను పరామర్శించిన రమేష్‌గౌడ్



నిర్మల్, నేటిధాత్రి: గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ ఏకైక కుమారుడు అమరవేణి సిద్ధార్థ్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మోకుదెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు అనంతుల రమేష్‌గౌడ్ నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్‌లో ఉన్న నర్సాగౌడ్ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరవేణి రాజలింగం గౌడ్, కుమార్‌గౌడ్, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పై నిరుద్యోగులను మోసం చేయొద్దు: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

- కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ఏమైంది?
- 67,763 ఉద్యోగాల భర్తీ ప్రచారంలో వాస్తవమెంత.?
- ప్రభుత్వ ఖాళీలు దాచిపెట్టి ప్రైవేట్ కొలువులపై హడావుడి
- హుజూర్‌నగర్ జాబ్ మేళాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, నేటిధాత్రి: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను పక్కదారి పట్టించేందుకే జాబ్ మేళాల పేరుతో హడావుడి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. జాబ్ మేళాలకు తమ వ్యతిరేకత లేదని.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల హామీలను అమలు చేయకుండా ప్రైవేట్ ఉద్యోగాలను చూపిస్తూ ప్రచారం చేసుకోవడాన్నే ప్రశ్నిస్తున్నామని తెలిపారు.ఏడాదికి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వం 67,763 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెబుతున్నప్పటికీ.. కాంగ్రెస్ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ అయినవి 16,978 మాత్రమేనని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ నోటిఫికేషన్ల ద్వారా 50,785 ఉద్యోగాలు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు.

**ఖాళీలు 19 వేలు.. భర్తీ 7,437నా....** రాష్ట్రంలో 19 వేల పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయని డీజీపీ ప్రకటించినప్పటికీ కేవలం 7,437 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడంపై మల్లయ్య యాదవ్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.

**ప్రభుత్వ పోస్టులపై ఎందుకు నోటిఫికేషన్లు లేవు....** హుజూర్‌నగర్, కోదాడ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఉన్నాయని.. వాటిని జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా పారదర్శకంగా భర్తీ చేయకుండా తెరవెనుక నియామకాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. అర్హులైన నిరుద్యోగులకు అవకాశం కల్పించేందుకు పత్రికల్లో నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఉత్తమ్‌కు బహిరంగ సవాల్....** హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంతమంది రిజిస్టర్ చేసుకున్నారు ఎంతమందికి వాస్తవంగా ఉద్యోగాలు వచ్చాయి. అనే పూర్తి వివరాలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ సవాల్ విసిరారు. కేవలం కంపెనీల ప్రతినిధులతో ఫొటోలు దిగడం, పేపర్లలో ప్రచారం చేసుకోవడం కోసమే జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయుం, కౌన్సిలర్ చీమ నరేష్, పైడిమర్రి సత్తిబాబు, భూపాల్ రెడ్డి, కరిముల్లా బాబా, పొట్ట కిరణ్ కుమార్, సంపేట ఉపేందర్, కందుల శ్రీకాంత్, పిట్టల భాగ్యమ్మ తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు...



భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ మంకెన కార్తీక్ హాజరైనారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు స్పష్టంగా వివరించేలా సోషల్ మీడియా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు పట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు వాస్తవాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వాస్తవాలను చేరవేయడంలో సోషల్ మీడియా కీలక వేదికగా మారిందని, పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సోషల్ మీడియా కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి తోట రజిత్ నాయకులు తోట సంతోష్, ఒద్దుల అశోక్ రెడ్డి,ఉడుత మహేందర్, బౌతు విజయ్, పృధ్వి, నాగపురి శ్రీధర్,గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ రావు, చిట్యాల మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్, మొగుళ్లపల్లి అధ్యక్షులు ఎండి రఫిక్,రేగొండ మండల అధ్యక్షుడు పున్నం రవి, కొత్తపల్లి గోరి మండల అధ్యక్షులు సూదనబోయిన ఓం ప్రకాష్ గణపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్, దుర్గం అంజి, సమీర్,మహేష్, నాగరాజు, చిలువేరు రాజు,గ్రామ స్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిఆర్ఓ కు వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



- సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషీధర్ రెడ్డి...

భూపాలపల్లి, నేటిధాత్రి: సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ వసంతకుమారికి వినతిపత్రం ఇచ్చారు సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. అనంతరం ఏడునూతుల నిషీధర్ రెడ్డి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన చారిత్రక దినమని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం, ఎందరో మహనీయుల త్యాగాలు, ప్రజల పోరాట స్ఫూర్తి ఫలితంగా తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# యూరియా బస్తా కావాలంటే... పురుగుమందు కొనాల్సిందే..!

- మండల కేంద్రంలో దందా చేస్తున్న ఎరువుల దుకాణ వ్యాపారి.
- రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎరువుల వ్యాపారి.
- చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు.



నల్లబెల్లి, నేటిధాత్రి: అసలే సగం కాలం సమిసిపోయింది రైతులు ఎంతసేపు ఆకాశం వైపు చూసినా గాని చుక్క నీరు కారిన పాపాన లేదు.. భూమిలో వేసిన సగం పంటలైన కాపాడుకునేందుకు రైతులు నానా తిప్పలు పడుతుంటే రైతుల నడ్డి విరిచేందుకు ఎరువుల వ్యాపారులు అందిన కాడికి దోచుకునేందుకు యూరియా బస్తా రూపంలో ప్రత్యక్షమై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ఒక ఎరువుల దుకాణం యజమాని దగ్గరికి రైతులు తమ గ్రూపు యాప్ లో నమోదు చేసుకున్న యూరియా బస్తా కోసం వెళితే పురుగుమందు కొంటేనే యూరియా ఇస్తానని లేకపోతే నీకు దిక్కున చోట చెప్పుకొని రైతులతో వాగ్వాదానికి దిగడంతో రైతులు తమ బాధను వ్యక్తం చేసేందుకు మండల వ్యవసాయ అధికారి బన్న రజితకు మొర పెట్టుకోగా. స్పందించిన అధికారి వెంటనే ఆ ఎరువుల దుకాణ యజమానికి చరవాణిలో మాట్లాడగా ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడంతో హుటాహుటిన ఎరువుల దుకాణాన్ని సందర్శించి రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. అదేవిధంగా ఎరువుల దుకాణ యజమానులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు యూరియా బస్తాలు ఇవ్వాలని అలా కాదని పురుగుమందును అంటగడితే సహించేది లేదని కాదని చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె పలు షాపుల యజమానులను హెచ్చరించారు.

# 18వ వార్డులో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని 18వ వార్డులో రూ.35 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నర్సంపేట డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు ఇన్‌చార్జి లకర్సు రమేష్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. 18వ వార్డులో అనేక సంవత్సరాలుగా అంతర్గత రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రోడ్ల నిర్మాణానికి రూ.35 లక్షల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా బోడ దస్రు ఇంటి నుంచి కాసుల విజయ ఇంటి వరకు, ఎం.డి. పాషా ఇంటి నుంచి యాదనాల్ల ఈశ్వరయ్య ఇంటి వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సంపేట పట్టణ అభివృద్ధిలో 18వ వార్డును మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో వార్డులో సీసీ రోడ్లతో పాటు పక్కా కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అభివృద్ధికే ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం రామానంద్, లక్ష్మి సహకారంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో 18వ వార్డు అధ్యక్షుడు బిట్ల మనోహర్, ఉపాధ్యక్షుడు నకినబోయిన మహేష్, న్యాయవాది కందికట్ల వీరేష్, మాజీ కౌన్సిలర్ దేవోజు సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు, గుంటి అశోక్, పట్టణ యువజన నాయకుడు బోళ్ల నవీన్, వార్డు యువజన అధ్యక్షుడు బత్తుల శివకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో భక్తజన సందడి..

## స్వాతి నక్షత్రం సందర్భంగా ఘనంగా గిరిప్రదక్షిణ

- ఏతెల్లవారుజామున నుంచే తరలివచ్చిన భక్తులు.. నామస్మరణల మధ్య ప్రదక్షిణ పూర్తి చేసి స్వామివారి దర్శనం...



యాదగిరిగుట్ట, నేటిధాత్రి: స్వాతి నక్షత్రం సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెల్లవారుజామున నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు యాదగిరిగుట్టకు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ నిర్వహించారు. గిరిప్రదక్షిణ అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**భక్తి శ్రద్ధలతో గిరిప్రదక్షిణ....** స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గిరిప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణ, భజనలతో గిరిప్రదక్షిణ మార్గం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి పలువురు భక్తులు ప్రదక్షిణ పూర్తి చేశారు.

**స్వామివారి దర్శనం.. తీర్థప్రసాదాల స్వీకరణ....** గిరిప్రదక్షిణ అనంతరం భక్తులు స్వామివారి సన్నిధికి చేరుకుని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయంలో అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి కృపతో తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.స్వాతి నక్షత్రం సందర్భంగా యాదాద్రిలో నిర్వహించిన గిరిప్రదక్షిణ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి



కేసముద్రం, నేటిధాత్రి: కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ, వారోత్సవాల్లో భాగంగా అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సిపిఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి నినాదంతో సాగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఆయన అన్నారు. ఇట్టి పోరాటం 1946 సెప్టెంబర్ 11 నుండి 1951 అక్టోబర్ 21 వరకు కొనసాగిందని ఆయన అన్నారు. ఆంధ్ర మహాసభ లో కమ్యూనిస్టు పార్టీ పిలుపును అందుకున్న గ్రామీణ ప్రాంతాలలోని రైతులు, చేతివృత్తుల వారు, బడుగు బలహీన వర్గాలు, కష్టజీవులు,సామాన్య ప్రజలు, నిరంకుశ నైజాం ప్రభుత్వ సైన్యంపై నెహ్రూ, పటేల్ సైన్యాలపై ఆయుధాలు చేత పట్టి పోరాటం నిర్వహించి 10 లక్షల ఎకరాల భూస్వాముల భూములను గుంజి పేద ప్రజలకు పంచడం జరిగింది. అదేవిధంగా 3000 గ్రామాలను గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పరచుకున్నారని ఈ మహత్తర పోరాటంలో 4,000 మంది అమరులైనారని, లక్షలాదిమంది ప్రజలు క్షతగాత్రులైనారని ఆయన అన్నారు. ఈ మహత్తర పోరాటంతో నైజాం ప్రభుత్వం చివరి రాజ్ మీరు ఉస్మాన్ ఆలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్ కు సరెండర్ అయినాడని ఆయన అన్నారు. ఈ తెలంగాణ గడ్డపై నీ కాళ్లు మొక్కుతా అన్న సామాన్య ప్రజలను ఆయుధాలు పట్టి సాయుదులుగా మలిచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే, అది ఎర్రజెండా అని ఆయన అన్నారు. ఈ మహత్తర పోరాటాన్ని పుచ్చలపల్లి సుందరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్, రావి నారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సుద్దాల హనుమంతు, చాకలి ఐలమ్మ, మద్ది కాయల లక్ష్మక్క, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఎస్. వి .కే. ప్రసాద్, ఎస్. సుగుణమ్మ, ఇలాంటి యోధులు, కవులు, రచయితలు, కళాకారులు నేతృత్వం వహించి నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించినారని ఆయన అన్నారు. అదేవిధంగా దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, బండి యాదగిరి లాంటి అనేకమంది విరోచిత పోరాటంలో ప్రాణాలను ఎదు రొడ్డి బలి అయినారని ఆయన అన్నారు. ఇట్టి పోరాటంలో పాల్గొన్న చరిత్ర లేని బిజెపి దాని మత సంస్థలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరించి తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమానికి పూనుకుంది దీనిని వక్రీకరించడం తగదని ఆయన అన్నారు. వాస్తవికంగా ఈ పోరాటం జాగిర్దారులకు, జమీందారులకు, నిజాం రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగింది అని ఆయన అన్నారు. భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవాడిదే భూమి కోసం జరిగిన పోరాటమని ఆయన అన్నారు. ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం సిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లోజు రామ్మోహన చారి, ఏఐసిటియు కార్మిక సంఘం నుండి గుగులోతు చిన్నరాజు, దుగ్గిరాల వెంకన్న, కనుకుల భాస్కర్, బానోతు రాజా, లాకావతు రవి, ఆంగోత్ బద్రి నాయక్, అందె భాస్కర్ రామ తార, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పరకాల, నేటిధాత్రి:** పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.పరకాల పట్టణంతో పాటు పరకాల,నడికూడ,ఆత్మకూరు,దామెర మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం లబ్ధిదారుల వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అధికారులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియానికి గడ్డి కోత పరికరం అందజేత



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మినీ స్టేడియంలో క్రీడాకారులు, వాకర్స్‌కు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో గోక లీలావతి ట్రస్ట్ ఆధ్వర్యంలో గడ్డి కోత పరికరాన్ని అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు గోక రామస్వామి, ఆయన కుమారులు గోక వినోద్, గోక నాగరాజు కలిసి రూ.12 వేల విలువైన గడ్డి కోత పరికరాన్ని మినీ స్టేడియం నిర్వాహకులకు అందించారు. వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్, ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థన మేరకు ఈ పరికరాన్ని అందించినట్లు తెలిపారు. తన సతీమణి గోక లీలావతి జ్ఞాపకార్థం గోక రామస్వామి ఈ సేవా కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్టేడియంలో పెరిగిన గడ్డితో క్రీడాకారులు, వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు క్రీడా సౌకర్యాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో గోక లీలావతి ట్రస్ట్ సహాయం కోరామని చెప్పారు. స్పందించిన ట్రస్ట్ నిర్వాహకులకు రూ.12 వేలు వెచ్చించి గడ్డి కోత పరికరాన్ని అందించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో స్టేడియం ఇన్‌చార్జి, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గాండ్ల భిక్షపతి, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, సభ్యులు డేవిడ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు దేవేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి పూజలు చేసిన కలెక్టరేట్ సిబ్బంది



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన కలెక్టరేట్ సిబ్బంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తా విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి ప్రజలు సుభిక్షంగాఉండాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని దేవుడిని కోరుకోవడం జరిగిందని వారు అన్నారు

## కాంగ్రెస్ పార్టీకి బొబ్బిలి పవన్ కళ్యాణ్ రాజీనామా



**గుండాల, నేటిధాత్రి:** మండల రాజకీయాల్లో ఊహించని సంచలనం చోటుచేసుకుంది.కాంగ్రెస్ పార్టీలో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన గొంతుకగా పేరుగాంచిన గుండాల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొబ్బిలి పవన్ కళ్యాణ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తీవ్ర మనస్తాపంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు శ్రమించిన కార్యకర్తలకు గుర్తింపు దక్కకపోవడం, ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి చెందడమే ఈ రాజీనామాకు ప్రధాన కారణమని తెలుస్తోంది.పార్టీ కోసం, ప్రజల కోసం ఎల్లవేళలా ముందుండి పోరాడాను. కానీ క్షేత్రస్థాయి కార్యకర్తల ఆవేదనను నాయకత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. అందుకే ప్రజాపక్షాన నిలబడటానికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాను అని తెలిపారు. బొబ్బిలి పవన్ కళ్యాణ్ మండల రాజకీయాల్లో యువజన విభాగాన్ని, సోషల్ మీడియా రంగాన్ని బలంగా ముందుకు నడిపించిన కీలక నాయకుడు పవన్ కళ్యాణ్ రాజీనామా చేయడం గుండాల మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక కాంగ్రెస్ వర్గాలకు కోలుకోలేని దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ తన తదుపరి రాజకీయ భవిష్యత్తుపై మరియు కార్యకర్తలతో కలిసి తీసుకోబోయే నిర్ణయంపై పూర్తి స్పష్టతనిచ్చే అవకాశం ఉంది.

## పోలీసులు డీజేనిర్వాహకులకు ముఖ్య సూచనలు.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** గణేష్ నిమజ్జనం/ఉత్సవాల సందర్భంగా డీజే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వాటికి సంబంధించిన సూచనలు తెలుపుతూ..

1. అనుమతించిన సమయం మరియు పరిమితుల్లో మాత్రమే డీజేలు వినియోగించాలి.
2. అధిక శబ్దంతో ప్రజలకు, వృద్ధులకు, చిన్నపిల్లలకు ఇబ్బంది కలిగించకూడదు.
3. నిర్ణయించిన సమయం తర్వాత సౌండ్ పెట్టరాదు.
4. పోలీసుల అనుమతి లేకుండా అదనపు సౌండ్ బాక్సులు/పరికరాలు ఏర్పాటు చేయరాదు.
5. ట్రాఫిక్‌కు లేదా ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదు.
6. పోలీసు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలి.
7. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత డీజే నిర్వాహకులపై చట్టప్రకారం తగిన చర్యలుతీసుకోబడతాయి.గణేష్ పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై కురుమూర్తి తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డికి ఘన సన్మానం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న నరేష్‌రెడ్డిని నర్సంపేట వైన్స్ యజమానులు ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను అభినందిస్తూ శాలువా కప్పి సత్కరించారు. నర్సంపేటలో విధులు నిర్వహించిన కాలంలో ఎక్సైజ్ శాఖకు, వైన్స్ నిర్వాహకులకు సమన్వయంతో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నర్సంపేట ఎక్సైజ్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జయశ్రీని వైన్స్ యజమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేటలో ఎక్సైజ్ శాఖకు, వైన్స్ నిర్వాహకులకు మధ్య సత్సంబంధాలు కొనసాగిస్తూ నిబంధనలకు అనుగుణంగా వ్యాపార నిర్వహణకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వైన్స్ యజమానులు మాట్లాడుతూ.. బదిలీపై వెళ్తున్న సీఐ నరేష్‌రెడ్డి సేవలను అభినందిస్తూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ జయశ్రీకి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఎక్సైజ్ శాఖ నిబంధనలను పాటిస్తూ ప్రభుత్వానికి సహకరించడంతో పాటు చట్టబద్ధంగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో నర్సంపేట వైన్స్ యజమానులు గంప రాజేశ్వర్ గౌడ్, బిక్షపతి, ముత్యం శీను, శ్రీకాంత్, మల్యాల మధుకర్ రావు, వేణుగోపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడు ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పీ సంకీర్త్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే మహాగణపతి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజల్లో ఉన్న సోదరభావం, ఐక్యత, పరస్పర సహకారం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నారని అభినందించారు.నవరాత్రి ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జన శోభాయాత్ర పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రజలను కోరారు.ఈ పూజా కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్ కుమార్, కాశీరాంతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం మానుకోవాలి



**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండలం ముత్తాపురంలో గల ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ నితిన్ సింగ్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం మానుకోవాలని గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కృషి చేయవలసిన ప్రిన్సిపల్ అకారణంగా క్రమశిక్షణ పేరుతో విద్యార్థులకు టిసిలు ఇస్తామని బెదిరించడం విద్యార్థుల తల్లిదండ్రులను గందరగోళానికి గురి చేయడం సరికాదని సిపిఎం గుండాల మండల కార్యదర్శి తోలెం గోపి మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ఏకలవ్య మోడల్ స్కూల్ ముత్తాపురంలో క్రమశిక్షణ పూర్తిగా లోపించిందని దీనికి పూర్తి బాధ్యత ప్రిన్సిపల్ వహించాలని అన్నారు.గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్య కొరకు ఏకలవ్య మోడల్ స్కూల్లో చేరితే అకారణంగా టీసీలు ఇస్తానంటూ భయభ్రాంతులకు గురి చేస్తు విద్యా సంవత్సరం మధ్యలో గిరిజన విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నాడని విద్యాభివృద్ధికి అడ్డుపడుతున్నాడని తక్షణమే ఉన్నతాధికారులు ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏకలవ్య మోడల్ స్కూల్ ముత్తాపురంలో విద్యా సంవత్సరం గడిచి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయలేదని, స్టూడెంట్ కమిటీని కూడా ఏర్పాటు చేయలేదని ఇంతవరకు పేరెంట్స్ కమిటీ మీటింగ్ కూడా ఏర్పాటు చేసిన దాఖలు లేవని పాఠశాలలో సమస్యలు ఏర్పడితే పేరెంట్స్ కమిటీ విద్యా కమిటీతో చర్చించకుండా ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోవడం ఎక్కడిదని ప్రశ్నించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు, గుట్కాలు సేవిస్తున్నారని అకారణంగా క్రమశిక్షణ పేరుతో చర్యలు తీసుకునే ప్రిన్సిపాల్ పాఠశాల ఆవరణంలోకి ఈ మాదక ద్రవ్యాలు, గుట్కాలు ఎలా వస్తున్నాయని ప్రిన్సిపల్ ఇంతవరకు పోలీస్ కంప్లైంట్ ఎందుకు చేయలేదని ఎక్కడ ఇవి అమ్ముతున్నారని ప్రాథమిక దర్యాప్తు కూడా నిర్వహించకుండా క్రమశిక్షణ పేరుతో గిరిజన విద్యార్థులకు టీసీలు ఇస్తానని బెదిరించడం భావ్యం కాదని అన్నారు. ఏకలవ్య స్కూల్లోని సమస్యలను పరిష్కరించాలని అకారణంగా టిసిల పేరుతో విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నత అధికారులను ఆయన కోరారు.

## అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలి

▶▶ కార్మికులకు 40 శాతం లాభాల వాటా వెంటనే ప్రకటించాలి...




**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణిలో గుర్తింపు పొందిన కార్మిక సంఘం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో, కొత్త గుర్తింపు ఎన్నికలు జరిగి కొత్త సంఘానికి గుర్తింపు వచ్చే వరకు జేబీసీసీఐలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా, సమాన అవకాశాలు కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ డిమాండ్ చేసింది.ఈ మేరకు సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు సంఘం నాయకులు మంగళవారం మెమోరాండం సమర్పించారు. కార్మికుల సమస్యలపై నిర్వహించే సమావేశాలు, చర్చలు, సంప్రదింపులు, అధికారిక కార్యక్రమాలకు జేబీసీసీఐలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని సంఘాలను సమానంగా ఆహ్వానించాలని కోరారు. అలాగే అన్ని సంఘాలకు యాజమాన్యం ముందు కార్మికుల సమస్యలను ప్రస్తావించే సమాన అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.2026 ఆర్థిక సంవత్సరానికి కార్మికులకు 40 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించి, ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికుల శ్రమ కీలకమని, కార్మికులు, వారి కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, వారి ప్రయోజనాల కోసం ఎస్సీఎంకేఎస్–బీఎంఎస్ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. ఎస్ఆర్పీ–3 నుండి ఏరియా సెక్రటరీ రాజారామ్ కిరణ్ కుమార్, పిట్ సెక్రటరీ భూంపల్లి రమేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ చల్ల శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంపల్లి తిరుపతి, జాయింట్ సెక్రటరీలు నిమ్మ రాజశేఖర్, గురిజాల మహేష్, మంద మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటనాథకాని లింగయ్య,ఆర్కే–5 నుంచి శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి, ఆఫీస్ సెక్రటరీ బుర్ర అరుణ్ కుమార్ గౌడ్, పిట్ సెక్రటరీ కుమ్మరి చంద్రశేఖర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ గూడ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ పగడి శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనె రామకృష్ణ,ఎస్ఆర్పీ–1 నుంచి పిట్, ఏరియా జాయింట్ సెక్రటరీ అడుగొప్పుల రాజు, పెండ్యాల సత్తయ్య, ఆర్కే–7 నుంచి పిట్ సెక్రటరీ కుంట రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్, జాయింట్ సెక్రటరీ కొండల్ రెడ్డి,ఎస్అండ్‌పీసీ నుంచి పిట్ సెక్రటరీ కొమ్మ బాపు, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐలి శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అష్టకాల శ్రీధర్, జాయింట్ సెక్రటరీలు పబ్బతి మల్లేష్, ఆకుతోట బాలకృష్ణ, ఒద్ది తిరుపతి, బొప్ప లక్ష్మణ్,ఎస్ఆర్పీ–ఓసీ నుంచి జాయింట్ సెక్రటరీ దుంపల శ్రీధర్‌తో పాటు నాగార్జున నాయక్, గోళ్ల సురేష్, ఎం. శ్రీరాములు, నీలం శ్రీనివాస్, శ్రీనివాస్, చ. శ్రీకాంత్, రాజరాజేశ్వరరావు, నాగభూషణం పాల్గొన్నారు.

# నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై చిట్యాలకు వచ్చిన నూతన సిఐ వై సతీష్ సార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు పుల్లా అశోక్,డి ఎస్ పి మండల అధ్యక్షులు పర్లపల్లి కుమార్, మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ, ఏం జె ఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రాజ్ కుమార్ మరియు శనిగరపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, నేటిధాత్రి:** దామెర మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.డెయిరీ నిర్మాణ ప్రణాళిక,స్థల పరిస్థితులు,రహదారి సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పాడి పరిశ్రమ ద్వారా మహిళలు,రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడమే డెయిరీ ప్రధాన ఉద్దేశమన్నారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత ప్రణాళిక ప్రకారం సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## సెప్టెంబరు 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే

▶▶ హైదరాబాద్ విలీనం. సాయిధ పోరాటం పాఠ్యాంశాల్లో చేర్పించాలి...

▶▶ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి...

▶▶ చరిత్రను వక్రీకరిస్తే బీజేపీ సహించదు..

▶▶ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ...



**నర్సంపేట, నేటిధాత్రి:** సెప్టెంబరు 17వ తేదీని అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవమే అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.విలీన దినం, ప్రజా పాలన దినం అంటూ పేర్లు మార్చినంత మాత్రాన నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రానికి లభించిన విమోచన చరిత్ర మారదని రాణి రుద్రమ స్పష్టం చేశారు. జాతీయవాదుల త్యాగాలను మరుగునపరిచే కుట్రలను బీజేపీ సహించదన్నారు.మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాల తరహాలో తెలంగాణలోనూ సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. అర్హులైన మహిళలందరికీ ఎన్నికల హామీ మేరకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సహాయం వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని కళాశాలలకు బకాయి పడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాల యాజమాన్యాలు నిలిపివేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే 22ఏ నిషేధిత జాబితా పేరుతో రైతులు, పేదల భూములను ఇబ్బందులకు గురిచేసే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని రాణి రుద్రమ డిమాండ్ చేశారు. భూములపై హక్కులు కలిగిన రైతులు, పేదలు తమ ఆస్తులను వినియోగించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని రాణి రుద్రమ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండింటి నేపథ్యం లక్ష్యాలు వేర్వేరని తెలిపారు. పరకాల, భైరాన్‌పల్లి వంటి చారిత్రక ఘట్టాలు, రజాకార్ల దమనకాండతో పాటు జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాట పాఠాలను పాఠ్యాంశాల్లో చేర్చి నేటి తరానికి అందించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 17 తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ దినమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జూలూరి రోజారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వడ్డేపల్లి నరసింహరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో–కన్వీనర్ కట్ల రాంచేందర్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్,నాయకులు జూలూరి మనీష్ గౌడ్,అబోతు రాజు యాదవ్, సంగెం శంకర్, గడ్డం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడిని జయప్రదం చేయాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈసంపల్లి బాబు విమర్శించారు. మంగళవారం నర్సంపేటలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలతో రైతులు పంటలను కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 22న నిర్వహించే విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడిని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొరబోయిన కుమారస్వామి, కట్కూరి శ్రీనివాసరెడ్డి, అక్కపెల్లి సుధాకర్, లక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాయుధ పోరాట వారోత్సవాల ర్యాలీ

▶▶ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని నేడు ఉదయం 9 గంటలకు కొమరయ్య భవన్ నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బారీ ర్యాలీ,ప్రదర్శనతో పాటు బస్టాండ్ వద్ద సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ ఆవరణంలో ఉన్న అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్య క్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. కావున సిపిఐ, ఏఐటీయూసీ ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.

## బీసీ హాస్టళ్లలో గ్యాస్ స్టవ్ ఏర్పాటు చేయాలి

వార్డెన్లు సమయపాలన పాటించాలి....

**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీసీ డీడీ రామ్మోహన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూలి బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు వంట చేయడానికి గ్యాస్ స్టవ్ సౌకర్యం లేకపోవడంతో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నారని తెలిపారు. దీంతో ఆహారం సరిగ్గా ఉడకకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఉదయం సమయానికి టిఫిన్ అందక విద్యార్థులు పాఠశాలలకు ఆలస్యంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, చదువును దృష్టిలో పెట్టుకుని ప్రతి బీసీ హాస్టల్‌లో వెంటనే గ్యాస్ ఏర్పాటు చేసి, వంటకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లిఅలాగే హాస్టళ్లలో విధులు నిర్వహించే వార్డెన్లు తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సమయానికి టిఫిన్ అందేలా పర్యవేక్షణ పెంచాలని, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు పాల్గొన్న నాయకులు బొచ్చు సందేశ్, గుగ్గిళ్ళ స్టాలిన్, సాదు రాకేష్

# ఉపాధి కూలీలు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం, నేటిధాత్రి:** కూలీలకు ఉపాధి కల్పన ధ్యేయంగా గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్నారని కూలీలు తమ పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో చౌదరి చెరువు నందు ఫిష్ పాండు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన కొలత ప్రకారం పనులు చేస్తూ ఉపాధి కూలీలు పూర్తి వేతనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు ధర్నా లింగయ్య, నాగారపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజయా రియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు గుండు వెంకన్న, దున్న అర్జున్,పాలకి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, జిల్లాలో ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గృహ నిర్మాణ శాఖ, ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులతో ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో గ్రౌండింగ్ నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతి దశను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాను గృహ నిర్మాణంలో ఆదర్శంగా నిలపాలంటే మంజూరైన ఇళ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి, నిర్మాణాలను పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్లు ఏయే దశల్లో ఉన్నాయో మండలాల వారీగా సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విచారణ, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడివోలను, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వివక్షకు తావులేకుండా పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించాలని స్పష్టం చేశారు.. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వ్యత్యాసం చూపించవద్దని అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇళ్ల కాలనీల్లో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బిల్లుల చెల్లింపులో ముందుండాలని ఆదేశించారు. నిర్మాణ పనులకు సంబంధించిన ఎం.బీ. నమోదులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. బిల్లుల చెల్లింపులో భూపాలపల్లి జిల్లా ముందువరుసలో ఉండేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇళ్ళు నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి వేగవంతం చేయాలని ఆదేశించారు. కాటారం డివిజన్ పరిధిలో పురోగతి చాలా తక్కువగా ఉందని, వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని మండలాల ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు తధితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన నేరేడ్‌మెట్ పోలీసులు

## ముగ్గురు నిందితుల అరెస్ట్.. 7 తులాల బంగారం, ద్విచక్ర వాహనం స్వాధీనం....






**మల్కాజిగిరి, నేటిధాత్రి:** నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 12న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో నేరేడ్‌మెట్ పరిధిలో ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును నిందితులు అపహరించినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల దృశ్యాలు, ఇతర ఆధారాలను పరిశీలించి నిందితులను గుర్తించారు. ఈ నెల 15న ఉదయం 10.30 గంటలకు నేరేడ్‌మెట్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు అంగీకరించినట్లు మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి, సీఐ వెంకటయ్య మీడియా సమావేశంలో తెలిపారు. అరెస్టయిన నిందితులను 19 ఏళ్ల రోహిత్ ఆర్య, 30 ఏళ్ల మహమ్మద్ సోను, 20 ఏళ్ల అనీంగా పోలీసులు గుర్తించారు. వారి నుంచి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలతో పాటు టీఎస్08బీఈ6819 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి జోన్ డీసీపీ పర్యవేక్షణలో, ఏసీపీ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ పోలీసులు కేసును ఛేదించారు. ఎస్ఐ సాయి అవినాష్, ఎస్ఐ జి. బాలరాజు, నేర పరిశోధన బృందం, సైబర్ నేరాల బృందం నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించారు.

# బీసీ హాస్టళ్లలో గ్యాస్ స్టవ్ ఏర్పాటు చేయాలి

## వార్డెన్లు సమయపాలన పాటించాలి



**ములుగు టౌన్, నేటిధాత్రి:** బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీసీ డీడీ రామ్మోహన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూ బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు వంట చేయడానికి గ్యాస్ స్టవ్ సౌకర్యం లేకపోవడంతో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నారని తెలిపారు. దీంతో ఆహారం సరిగ్గా ఉడకకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఉదయం సమయానికి టిఫిన్ అందక విద్యార్థులు పాఠశాలలకు ఆలస్యంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువును దృష్టిలో పెట్టుకుని ప్రతి బీసీ హాస్టల్‌లో వెంటనే గ్యాస్ స్టవ్ ఏర్పాట్లు చేసి, వంటకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే హాస్టళ్లలో విధులు నిర్వహించే వార్డెన్లు తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సమయానికి టిఫిన్ అందేలా పర్యవేక్షణ పెంచాలని, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పాల్గొన్న నాయకులు బొచ్చు సందేశ్, గుగ్గిళ్ళ స్టాలిన్, సాదు రాకేష్

# గణపురం బీజేపీ మండల కన్వీనర్ గా మంద మహేష్



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రానికి చెందిన మంద మహేష్ ను బీజేపీ గణపురం మండల కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది అని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిదర్ రెడ్డి ప్రకటించారుమంద మహేష్ 2009 నుండి 2011 వరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తగా,2011లో భూపాలపల్లి సిద్ధార్థ డిగ్రీ కళాశాల కన్వీనర్ గా,2012 నుండి 2014 వరకు గణపురం మండల కన్వీనర్ గా,2014 నుండి 2017 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీజేవైమ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా,2017 నుండి 2021 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేవైమ్ ప్రధాన కార్యదర్శి గా,2021 నుండి 2024 వరకు బీజేవైమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా,2024 నుండి 2016 వరకు బీజేవైమ్ కళాశాల విభాగంలో రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు మంద మహేష్ ఎన్నో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసిన ఫలితంగా అక్రమ కేసులలో మంద మహేష్ ను ఇరికించి పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టు తిప్పడం జరిగింది,మలిదశ తెలంగాణ ఉద్యమం లో చురుగ్గా పాల్గొని జైలు జీవితం గడిపిన సందర్భాలు కూడా ఉన్నాయి ఈ 16 సంవత్సరాల కాలంలో జరిగిన ప్రతి ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేశారు,అలాగే రాష్ట్ర లో జరిగిన ఉప ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్,మునుగోడు,నాగార్జున సాగర్, ఎన్నికలలో వెళ్ళి పనిచేయడం జరిగింది,అలాగే హైద్రాబాద్ జి హెచ్ ఎం సి ఎన్నికలలో సీతాఫల్ మండి ఎన్నికలో కూడా పని చేశారు,అలాగే గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో కరోనా సమయంలో బీజేపీ అభ్యర్థి రావుల కిషన్ కోమల గెలుపు కోసం నా చేశారూ,బిజెపి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పని చేసున్న కారణంగా మంద మహేష్ ను గణపురం మండలం లో ఏ పార్టీ నాయకుణ్ణి కూడా చేయని విధంగా అధికంగా ముందస్తు అరెస్టు చేసి ఎన్నో సార్లు పోలీస్ స్టేషన్లు లోనే రాత్రి పూట ఉంచుకొని వారి కుటుంబ సభ్యులను మనో వేదనకు గురు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయితన ఎన్నికకు సహకరించినటువంటి బీజేపీ భూపాలపల్లి ఎమ్మెల్యేఅభ్యర్థి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు ఎడునుతుల నిషిదర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి, జన్నే మొగిలి, లింగంపల్లి ప్రసాద్ రావు వెన్నంపల్లి పాపన్న కన్నం యుగంధర్ నాగపురి రాజమౌళి గౌడ్ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాటికొండ రవి కిరణ్ దొంగల రాజేందర్,పెండ్యాల రాజు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎంపికైన అభ్యర్థులకు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు

- 300 కంపెనీలకు ఆహ్వానం.. 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు..
- ఆఫర్ లెటర్లు అందజేయనున్న పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు...
- ప్రతి అభ్యర్థికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూ అవకాశాలు కల్పించేలా ఏర్పాట్లు...
- ఎంపికైన అభ్యర్థులకు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు...
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి....




**సూర్యాపేట, నేటిధాత్రి:** గ్రామీణ ప్రాంతాల్లోని విద్యావంతులైన నిరుద్యోగ యువతకు, ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు మధ్య బలమైన, నిరంతర అనుసంధానం ఏర్పడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ యువతలో ప్రతిభకు కొదవ లేకపోయినా, సంఘటిత రంగంలోని ఉద్యోగావకాశాలను అందుకునేందుకు సరైన వేదిక లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకు ప్రభుత్వం వ్యవస్థీకృత కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు. సెప్టెంబర్ 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లపై మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొనే కంపెనీల ప్రతినిధులు వందకు పైగా విద్యాసంస్థల ప్రతినిధులు, స్థానిక అధికారులను ఉద్దేశించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.. విద్యావంతులైన యువతలో నిరుద్యోగం సమాజాన్ని వేధిస్తున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీతోపాటు వివిధ వృత్తి విద్యాకోర్సులు చదివించేందుకు తల్లిదండ్రులు తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేస్తున్నప్పటికీ, చదువు పూర్తయిన తరువాత పిల్లలకు తగిన ఉద్యోగాలు లభించక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా తన సుదీర్ఘ ప్రజాజీవితంలో ఇటువంటి తల్లిదండ్రులను అనేక మందిని కలిశానని చెప్పారు. మునగాల వంటి గ్రామంలో చదివిన ఇంజినీరింగ్ లేదా వృత్తి విద్యా పట్టభద్రుడికి హైదరాబాద్‌లో నివసించే యువకుడితో సమానంగా ప్రముఖ కంపెనీలను సంప్రదించే అవకాశం ఉండదని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగ ఖాళీల వివరాలు తెలుసుకోవడం, పేరొందిన సంస్థలను సంప్రదించడం, పదేపదే హైదరాబాద్‌కు ప్రయాణించడం, ఇంటర్వ్యూలకు హాజరుకావడం గ్రామీణ యువతకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. గ్రామీణ యువత ప్రముఖ కంపెనీల వద్దకు సులభంగా చేరుకోలేకపోతే, ఆ కంపెనీలనే గ్రామీణ యువత ముంగిటకు తీసుకురావాలి. అదే కోదాడ మెగా జాబ్‌మేళా ప్రధాన ఉద్దేశం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, విద్యాసంస్థలు అందిస్తున్న అర్హతలు, యువతలో ఉన్న ప్రతిభ ఈ మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నమే ఈ జాబ్‌మేళా అని తెలిపారు. ఒకే ప్రాంగణంలో అనేక సంస్థల ప్రతినిధులను కలిసి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం గ్రామీణ నిరుద్యోగులకు కల్పించనున్నట్లు చెప్పారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఒక్కొక్కరికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో 200కు పైగా కంపెనీలు పాల్గొనగా ఈసారి కోదాడ జాబ్‌మేళాకు సుమారు 300 కంపెనీలను ఆహ్వానించినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌తోపాటు వివిధ పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంస్థలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమలను ఇందులో భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు. అపోలో గ్రూప్, జీఎంఆర్, రాంకీ, మహీంద్రా అండ్ మహీంద్రాతోపాటు సిమెంట్, తయారీ, సేవలు, ఐటీ, ఫార్మా, నిర్మాణ, వ్యాపార రంగాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థలను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి పరిశ్రమ జాబ్‌మేళాలో పాల్గొనేలా పరిశ్రమల శాఖ అధికారులు వ్యక్తిగతంగా సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల శాఖ, సింగరేణి సంస్థ సమన్వయంతో ఈ నియామక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళా ద్వారా 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు సాధ్యమైనంత వరకు జాబ్‌మేళా ప్రాంగణంలోనే ఆఫర్ లెటర్లు అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేస్తారని వెల్లడించారు. జాబ్‌మేళాపై ఇప్పటికే సుమారు లక్షన్నర మంది ఉద్యోగార్థులకు బల్క్ సందేశాలు పంపించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ నమోదు ద్వారా అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం వంటి వివరాలను ముందుగానే వర్గీకరించి, కంపెనీలు తెలిపిన మానవ వనరుల అవసరాలకు అనుగుణంగా అనుసంధానం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, మండల స్థాయి అధికారులు తమ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతను గుర్తించి జాబ్‌మేళా సమాచారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. జాబ్‌మేళాకు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్‌కు సంబంధించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదికకు ఇరువైపులా సుమారు 200 మీటర్ల వరకు వాహనాల రాకపోకలను నియంత్రించి, అభ్యర్థులు సులభంగా నడిచి వెళ్లేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని సూచించారు. కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతోపాటు రవాణా, వసతి, భోజన సదుపాయాల సమన్వయ బాధ్యతలను కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట ఆర్డీఓలకు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వ బాధ్యత అవకాశాల వేదికను నిర్మించడం, పేరొందిన కంపెనీలను గ్రామీణ యువత వద్దకు తీసుకురావడం. ఆ వేదికపై తమ ప్రతిభను నిరూపించుకొని ఉద్యోగాన్ని సాధించే అవకాశం ప్రతి యువతీయువకుడికీ కల్పిస్తాం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోదాడ మెగా జాబ్‌మేళా కేవలం ఒక్కరోజు నిర్వహించే నియామక కార్యక్రమంగా మిగిలిపోకూడదని, గ్రామీణ ప్రతిభను విద్యాసంస్థలు, సంఘటిత పారిశ్రామిక రంగంతో అనుసంధానించే శాశ్వతమైన, ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయగల ఆదర్శ నమూనాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తరగతి గది నుంచి ఇంటర్వ్యూ గదికి, అక్కడి నుంచి ఉద్యోగ నియామక పత్రం వరకు యువత ప్రయాణాన్ని ఒకే వేదికపై సాకారం చేయడమే ఈ జాబ్‌మేళా లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహతోపాటు వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

- తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి బీజేపీ...
- ప్రజా సేవే లక్ష్యంగా 'సేవా సంకల్ప అభియాన్'...




**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, తెలంగాణ విమోచన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా చేర్చి భావితరాలకు అందించాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని రాయల్ ప్లాజాలో బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం గారి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల బీజేపీ అభ్యర్థి, యాప సీతయ్య, మాజీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాప సీతయ్య మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భానికి తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, తెలంగాణ విమోచన ఉద్యమంలో పాల్గొన్న యోధుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హైదరాబాద్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహంతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన పోరాట చరిత్రను ప్రతిబింబించే మ్యూజియంలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాంజీ గోండు వంటి పోరాట యోధులతో పాటు స్థానికంగా ఉద్యమంలో పాల్గొన్న వీరుల చరిత్రను గుర్తించి వారి పేరుతో స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా, మండల కేంద్రాల్లో సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించాలని, తెలంగాణ విమోచన పోరాటానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు గెజిట్ విడుదల చేసిందని, గత రెండు సంవత్సరాలుగా కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సెప్టెంబర్ 17ను 'ప్రజాపాలన దినోత్సవం' పేరుతో నిర్వహించడం చారిత్రక వాస్తవాలను విస్మరించడమేనని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ విమోచన చరిత్రను గౌరవించాలని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా 'సేవా సంకల్ప అభియాన్' సేవా సంకల్ప అభియాన్ గురించి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల బీజేపీ అభ్యర్థి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప అభియాన్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాలో కూడా ప్రజా భాగస్వామ్యంతో 25 రకాల సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు, మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, విద్యార్థులకు కెరీర్ కౌన్సెలింగ్, యువతకు నైపుణ్యాభివృద్ధి, రైతులకు అవగాహన, సీనియర్ సిటిజన్లకు సేవా కార్యక్రమాలు, అవయవదానంపై అవగాహన తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్న తరహాలో ఆ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎంతవరకు చేరాయి, ఇంకా ఎవరికి ప్రయోజనం అందాల్సి ఉందనే అంశాలను గుర్తించి ప్రజలకు సహాయం చేసే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 17న 'ఆశీస్సుల దీపం' సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు 'ఆశీస్సుల దీపం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. దేవాలయాలు, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, బహిరంగ ప్రదేశాల్లో 25 దీపాలను వెలిగించి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో కీలక స్థానానికి ఎదుగుతోందని నాయకులు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కృష్ణవేణి నాయక్, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ నగరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, భర్తాపురం నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, రాష్ట్ర పాలసీ రీసెర్చ్ కో-కన్వీనర్ గుగులోతు స్వరూప, దీజేవీ జిల్లా అధ్యక్షుడు మాదరి శ్రీకాంత్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొర్ర సుమలత, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్‌కుమార్, గాధం కుమార్, రేవతి, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం-ములుగు

**ములుగు టౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు గారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇన్చార్జి భర్తపురం నరేష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర చారి గారు పాల్గొనడం జరిగింది. వీరు మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17, 2026 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, ములుగు మండల కేంద్రంలో కూడా చేయాలని చెప్పాడం జరిగింది. ఈ సందర్భంగా నెలరోజుల పాటు ప్రజలకు ఉపయోగపడే వివిధ సేవా, స్వచ్ఛత, ఆరోగ్యం, పర్యావరణం, ప్రజా అవగాహన మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని నిర్ణయించారు. దేశవ్యాప్తంగా ఈ అభియాన్‌లో రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, వృక్షారోపణ, స్వచ్ఛత కార్యక్రమాలు, మహిళలు--యువత కోసం అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు సమాచారం అందించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.



- రక్తదాన కార్యక్రమాలు
- ఓటరు అవగాహన కార్యక్రమాలు
- నిర్వహించనున్న ముఖ్య కార్యక్రమాలు
- నీటి సంరక్షణ, జల పరిరక్షణపై అవగాహన
- ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన శిబిరాలు
- మహిళల ఆరోగ్యం, పారిశుధ్యంపై అవగాహన
- వృక్షారోపణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు
- స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన
- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన
- విద్యార్థులు, యువతకు విద్య--కెరీర్ అవగాహన కార్యక్రమాలు
- సేవా భావం, దేశభక్తి మరియు సామాజిక బాధ్యతపై ప్రజల్లో చైతన్యం

ఈ కార్యక్రమం ద్వారా "సేవే పరమావధి -- ప్రజాసేవే లక్ష్యం" అనే స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలని బీజేపీ ములుగు మండల నాయకులు, కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొర్ర సుమలత,మండల ఉపాధ్యక్షులు హేమాద్రి, లింగంపల్లి రవీందర్ రావు మండల ప్రధాన కార్యదర్శిలు లకావత్ రాజ్ కుమార్,కుక్కల పవన్ కళ్యాణ్, కార్యదర్శులు గుండబోయిన శ్రీహరి గౌడ్,యాట సాగర్, నాయకులు యాద సంపత్,కొండబోయిన వెంకటేష్, రేవతి, అనిల్ ప్రశాంత్ జనార్ధన్,నరేష్ మమన్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో కాలనీలో ఘనంగా మహా అన్నప్రసాద వితరణ



## దాతలకు సన్మానం చేసిన సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి...

**మంచిర్యాల, నేటిధాత్రి:** నస్పూర్‌లోని టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీమతి అయిత తులసిబాయి,కీ.శే. అయిత రాజయ్య కుటుంబ సభ్యులు,వారి కుమారుడు అయిత ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ,శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు అయిత తులసిబాయి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దాతల సహకారంతో ప్రతిరోజూ మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ,సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న దాతలు,కాలనీ వాసులు, మహిళలు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణకు సహకరించిన అయిత తులసిబాయిని టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్,సొసైటీ నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య,శ్రీపతి బాపురావు,బొడ్డు శ్రావణ్ కుమార్,భూముల రామ్మోహన్, సైండ్ల వెంకటయ్య, నాగేశ్వరరావు,గుండేటి యోగేశ్వర్,తిరుపతిరెడ్డి, సునీత,రాజేందర్,టి.తిరుపతి, ఎన్.సత్యనారాయణతో పాటు టీఎన్జీవో కాలనీ నాయకులు, మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్‌ను నియమించాలి

▸▸ప్రజలు, గర్భిణీల ఇబ్బందులు.. డీఎంహెచ్‌ఓకు వినతి...



**గీసుకొండ, నేటిధాత్రి:** సూర్య తండ గ్రామపంచాయతీ పరిధిలో ఆశా వర్కర్ లేక ప్రజలు, గర్భిణీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచ్ బానోతు రాఘవేంద్ర తెలిపారు. ఈ మేరకు మంగళవారం డీఎంహెచ్ఓ డా. బి. రాజారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఆశా వర్కర్ లేకపోవడంతో గర్భిణీలు, బాలింతలు, ఇతర ప్రజలకు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. గ్రామానికి వెంటనే ఆశా వర్కర్‌ను నియమించి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి





**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని చల్లూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం ఉద్యోగ, పెన్షనర్ల, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చేపట్టిన డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు ఎక్కడివక్కడే పెండింగ్లో ఉన్నాయని,ఇదిగో అదిగో అంటు దాట వేసే దోరణిలో ఉందంటూ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యలపై స్పందించాలని, పి ఆర్ సి 45%శాతం ఫిట్మెంటు ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏభుషి శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సలర్ సదానందం,జిల్లా కౌన్సలర్, జిల్లా ఆడిట్ కమిటీ మేకమల్ల శ్రీనివాస్ జిల్లా కౌన్సిలర్ ,సభ్యులు గూటం ఉమారెడ్డి జిల్లా బాధ్యులు, సంపత్ రెడ్డి, మండల బాధ్యులు కనకం శ్రీనివాస్, చీటి వెంకట నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కళా జాతరను విజయవంతం చేద్దాం



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** యాభై రెండేళ్ల అరుణోదయలో యాభై ఏళ్ల విమలక్క ప్రస్థానం.50 గంటల పాటు ఏకధాటిగా ఆటా పాట కార్యక్రమం మెటుపల్లి పట్టణంలోని లలిత కళా సమితి భవనంలో అరుణోదయ సాంస్కృతిక సంస్థ, జగిత్యాల జిల్లా కళాకారుల ఐక్య వేదిక, లలిత కళా సమితి మెటుపల్లి వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఈ సెప్టెంబర్ 26, 27, 28 తేదీలలో యాభై రెండేళ్ల అరుణోదయలో 50 ఏళ్ల విమలక్క పాటల ప్రస్థానానికి గుర్తుగా 50 గంటల పాటు ఆర్టీసీ కళ్యాణ మండపం, బాగ్ లింగంపల్లి , హైదరాబాద్ లో ఏకధాటిగా సాగే ఆటా పాటల ప్రజా కళాజాతర కార్యక్రమంలో కవులు, కళాకారులు, రచయితలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కళాకారులు ఈ సందర్భంగా తెలియజేసి కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పీడిత ప్రజల సంక్షేమం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం, తెలంగాణ మలిదశ ఉద్యమంలో గజ్జె కట్టి పాటలు పాడి, ధూం ధాం కార్యక్రమాల ద్వారా ప్రజలను ఉద్యమం వైపు నడిపించిన గొంతుకగా నిలిచారని వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకట స్వామి, జగిత్యాల జిల్లా కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు మల్లిక్ తేజ, జాయింట్ సెక్రటరీ గడ్డం రమేష్, సభ్యులు క్రాంతి, లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, డీఎల్ ఎన్ వర్మ, అనంతం, శేఖర్, జయవీర్, రహీం, అరుణోదయ కళా సంస్థ కళాకారులు శ్రీనివాస్,తాటికొండ లత, లక్ష్మీ, లత, కవులు కళాకారులు కళాభిమానులు, కళా పోషకులు పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకులకు పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్

▸▸వీణవంక ఎస్సైఆవుల తిరుపతి...



**వీణవంక, నేటిధాత్రి:** గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అహంచనీయ ఘటనలు జరగకుండా మంగళవారం రోజున డీజే నిర్వాహకులకు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. నిమర్జనం ఊరేగింపులో డీజే శబ్దం వల్ల ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అధికారుల సూచన మేరకు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొన్న రాదని తెలిపారు. యువత రెచ్చగొట్టే విధంగా, వ్యవహరించకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఇలాంటి సమావేశంలో నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రత చర్యలు శబ్ద నియంత్రణ పై నిర్వాహకులకు ఎస్సై సూచనలు ఇచ్చారు.

# నవరాత్రి ఉత్సవాలో..



**కొడిమ్యాల, నేటిధాత్రి:** గణేశుడికి కూడా కోతుల ఆగడాలు తప్పడం లేదు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఏర్పాటు చేసిన మండపాలపై దాడులు చేస్తూ భక్తులు, నిర్వాహకులను, బెదిరిస్తున్నాయి. నాచుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర్లో వలల మధ్యలో వినాయకుడు కాపలిగా మహిళలు, నవరాత్రులు సందర్భంగా భక్తులు సమర్పించే నైవేద్యం పూలు పండ్లు ఎత్తుకెళ్లి చిందరవందర చేస్తున్నాయి. వినాయకుడి చేతిలోని లడ్డు ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను, పూజ సామాగ్రిని ఎత్తుకెళ్లడంతో గణేశుని మండపాల వద్ద నిర్వాహకులు వంతులు హరిగా కాపలు ఉంటున్నారు. కొన్ని మండపాలకు వలలు, ఇనుప జాలీలు ఏర్పాటు చేస్తున్నారు. విఘ్నేశుడికి కూడా కోతుల ఆగడాలు తప్పడం లేదు, వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు, ప్రతి సంవత్సరం కోతుల బెడద ఎక్కువ అవుతుందని అంటున్నారు.

# నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో 60 పోస్టుల భర్తీ





**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వివిధ అధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్, గౌరవ వేతనం ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. మొత్తం 60 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య తెలిపారు.వీటిలో 9 ప్రొఫెసర్, 19 అసోసియేట్ ప్రొఫెసర్, 29 అసిస్టెంట్ ప్రొఫెసర్, 3 ట్యూటర్ పోస్టులు ఉన్నాయి. నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన 31 మార్చి 2027 వరకు లేదా వాస్తవ అవసరం ముగిసే వరకు కొనసాగనున్నాయి.

**▸▸దరఖాస్తుల స్వీకరణ కోసం తేదీల వివరాలు..** సెప్టెంబర్ 17 నుంచి 21వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలనతో కూడిన దరఖాస్తులను సెప్టెంబర్ 21న సాయంత్రం 4 గంటల వరకు, ప్రభుత్వ వైద్య కళాశాల, పాఖాల్ రోడ్, నర్సంపేటలోని ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలి.సెప్టెంబర్ 22 నుంచి 24 వరకు దరఖాస్తుల పరిశీలన, సెప్టెంబర్ 25న తాత్కాలిక జాబితా, సెప్టెంబర్ 26న అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 29న తుది మెరిట్ జాబితాను ప్రకటించనున్నారు.అర్హతలు, దరఖాస్తు ఫారం, పూర్తి నోటిఫికేషన్, మార్గదర్శకాల కోసం www.gmcnspt.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని డాక్టర్ సంధ్య సూచించారు. ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్, ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట డీఎస్సీ చైర్మన్ డాక్టర్ సత్యశారద ఐఏఎస్ పర్యవేక్షిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య తెలిపారు.

**వైద్య కళాశాలలో విభాగాల వారీగా పోస్టులు..**

- ▸▸అనాటమీ: ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,ట్యూటర్లు 3,
- ▸▸ఫిజియాలజీ: ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸బయోకెమిస్ట్రీ: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸పాథాలజీ: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸మైక్రోబయాలజీ: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸ఫార్మకాలజీ: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸ఫోరెన్సిక్ మెడిసిన్: ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్,
- ▸▸కమ్యూనిటీ మెడిసిన్(ఎస్పీఎం)అసోసియేట్ ప్రొఫెసర్ 1,అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸జనరల్ మెడిసిన్: అసోసియేట్ ప్రొఫెసర్ 1– టీబీ & సీడీ: ప్రొఫెసర్ 1,
- ▸▸చర్మవ్యాధులు (డివిఎల్): అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,
- ▸▸సైకియాట్రీ: ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,
- ▸▸పీడియాట్రిక్స్: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,
- ▸▸జనరల్ సర్జరీ: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,
- ▸▸ఆర్థోపెడిక్స్: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸ఈఎన్‌టీ: అసోసియేట్ ప్రొఫెసర్ 1,
- ▸▸ఆప్తాల్మాలజీ: అసోసియేట్ ప్రొఫెసర్ 1,
- ▸▸ఓబీజీ & గైనకాలజీ: ప్రొఫెసర్లు 2, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 4,
- ▸▸రేడియో డయాగ్నోసిస్: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2,
- ▸▸అనస్థీషియా: అసోసియేట్ ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,
- ▸▸ఎమర్జెన్సీ మెడిసిన్ (ఈఎండి): ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్ 1,
- ▸▸హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్: ప్రొఫెసర్ 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,

## స్కూల్ యూనిఫామ్ మెటీరియల్ విద్యార్థిని విద్యార్థులకు అందించిన సర్పంచ్



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఉపాధ్యాయుల పిలుపుమేరకుముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ వెళ్లారు వారి చేతుల మీదుగా స్కూల్ యూనిఫామ్ షూస్ బెల్ట్ అందించడం జరిగింది . వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం తో పాటు బెల్టు షూలు కూడా అందించడం జరుగుతుంది హర్షం వ్యక్తం చేశారు పిల్లలు బాగా చదివి మంచి గురుకులాల్లో సీట్లు సాధించి పై చదువులు చదివి గొప్పవారు కావాలని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు

## ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మి గౌడ్



**కేసముద్రం, నేటిధాత్రి:** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో “డింపుల్ కిరాణా ఫ్యాన్సీ జనరల్ స్టోర్”ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి షాపు యజమాని కొమ్మడబోయిన రంజిత్‌కు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభించిన ఈ వ్యాపారం దిగ్విజయంగా సాగి, యజమానికి మంచి లాభాలు తేవాలని మరియు గ్రామస్తులకు నాణ్యమైన సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యాపార నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఏర్పుల సునీత కుమారస్వామి, ?తండ సంపత్, ?జెనిగల అనిల్,?జీజుల వరలక్ష్మీ సందీప్, ?సోమ మోహన్, ?అల్లి రమేష్, ?నల్లగొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

**రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం**

**అమరావతి,నేటిధాత్రి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికిపట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంబుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్–1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ?యజియాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి

**దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం**

**మంత్రి సత్యకుమార్ యాదవ్**

**డెస్క్, నేటిధాత్రి:** భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఘన నివాళులర్పించారు. ఇంజినీరింగ్ రంగానికి, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకంఇంజినీర్ల విజ్ఞానం, కొత్త ఆలోచనలు, అంకితభావం దేశ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని మంత్రి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకంసర్ ఎం. విశ్వేశ్వరయ్య చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ పురోగతికి ఇంజినీర్లు మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# కోదాడలో 19న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం

▸▸జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్....



**కోదాడ, నేటిధాత్రి:** 19న కోదాడ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై మంగళవారం కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల రిజిస్ట్రేషన్, కంపెనీల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున శాఖల వారీగా బాధ్యతలు కేటాయించి సమన్వయంతో పనిచేయాలని అధికారులను సూచించారు. అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ కే. నరసింహ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా సర్వే చేయండి - అధికారులకు అడిషనల్ కలెక్టర్ ఆదేశం



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గారు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామ శివారులో జరుగుతున్న సర్వే పనుల తీరును పరిశీలించి, సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా, పారదర్శకంగా కొలతలు చేపట్టాలని, రైతులకు న్యాయం జరిగేలా సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ భూముల పత్రాలను సిద్ధంగా ఉంచుకొని సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్, మండల సర్వేయర్, జీపీఓ, లైసెన్స్ సర్వేయర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి మండలానికి 108 సేవలు తెచ్చి రెండేళ్లు - ప్రజా పాలనతో భూపాలపల్లిలో కాంగ్రెస్ కు తిరుగులేని ఆధిపత్యం



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్ సేవలు ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు మాట్లాడుతూ.. 2009, 2014, 2018 సంవత్సరాల్లో అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఆ సేవను తీసుకురావడానికి చొరవ చూపిన దాఖలాలు కూడా లేవన్నారు. గతంలో ఎవరు వచ్చినా మండల ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోలేదన్నారు.కానీ ప్రజల కష్టాన్ని, అవసరాన్ని గుర్తించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు రెండేళ్ల క్రితమే మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్ సేవను అందుబాటులోకి తెచ్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. నేటికీ ఆ సేవలు నిరంతరాయంగా కొనసాగుతూ నిత్యం ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు కాపాడుతున్నాయన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడమే నిజమైన ప్రజా ప్రతినిధి బాధ్యత అని ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావు గారు నిరూపించారన్నారు.

**▸▸ప్రజా ప్రభుత్వ పథకాలతో ప్రజల్లో కాంగ్రెస్ కు తిరుగులేని ఆదరణ:**


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో కాంగ్రెస్ జెండా ఎగురుతోందన్నారు.

- ▸▸మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్,
- ▸▸గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు,
- ▸▸రైతు భరోసా కింద ఎకరానికి రూ.15,000, రూ.2 లక్షల రుణమాఫీ,
- ▸▸దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకం,
- ▸▸ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఉచిత వైద్యం, లక్షలాది కొత్త రేషన్ కార్డులు మంజూరుతో ప్రజలకు అండగా నిలిచిందన్నారు.

అందుకే రాబోయే ఎన్నికల్లో కూడా తిరుగులేని ఆధిపత్యంతో అఖండ విజయం సాధిస్తారని ఆకాంక్షిస్తున్నానని, భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణ రావు గారు మళ్లీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తక్కలపల్లి రాజు స్పష్టం చేశారు.

## అనుమతులు లేకుండా డీజే లను నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవు.

▸▸గణపురం ఎస్సై భోగరాల అశోక్....



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలో సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా అనుమతి లేకుండా డీజే సౌండులను నిర్వహించిన పలువురిని గణపురం పోలీసులు డీజే యాజమాన్యాలను అదుపులోకి తీసుకొని బైండోవర్ చేయడం జరిగిందని గణపురం ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమం గణపురం రెండవ ఎస్సై రాజశేఖర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజనీర్ల సేవలు దేశ నిర్మాణంలో అత్యంత కీలకం

**ఇంజనీర్స్ డే సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు శుభాకాంక్షలు**

**అమరావతి, నేటిధాత్రి:** ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహోన్నత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి, అందించిన సేవలను స్మరించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణ, నిబద్ధతతో ఇంజనీర్లు దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో గతంలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. పోలవరం, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీ–నీవా వంటి దశాబ్దాల కలల ప్రాజెక్టుల పురోగతిలో ఇంజనీర్ల కృషి ప్రశంసనీయమని అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, సాంకేతిక నైపుణ్యం నేటి ఇంజనీర్లకు ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ఇంజనీర్లు సాంకేతికతను ప్రజా ప్రయోజనాలకు మరింత విస్తృతంగా వినియోగించాలని ఆకాంక్షించారు. ఇంజనీర్ల విజ్ఞానం రాష్ట్ర ప్రగతికి బలమని, వారి నైపుణ్యం జలవనరుల అభివృద్ధికి వెన్నెముక వంటిదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు అందించేందుకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు రాష్ట్రాభివృద్ధికి మరింతగా దోహదపడాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆకాంక్షించారు.


# ఇంజనీర్ల ఆలోచనలు... దేశ ప్రగతికి పునాదులు

**ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి**

**విజయవాడ, నేటిధాత్రి:** భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను విజయవాడలోని ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ పుల్లారెడ్డి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యుత్ రంగంలో ఇంజనీర్లు అందిస్తున్న సేవల విషయంలో విద్యుత్ సరఫరా, నాణ్యమైన సేవలు, సాంకేతిక అభివృద్ధి, విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణలో ఇంజనీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలను స్వీకరిస్తూ విద్యుత్ రంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ భద్రత, సరఫరా నాణ్యత, అంతరాయాల నివారణకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, నిజాయితీ, సాంకేతిక నైపుణ్యం, దేశ సేవా స్ఫూర్తి ప్రతి ఇంజనీర్‌కు ఆదర్శమని పేర్కొన్నారు.“ఇంజనీర్ల ఆలోచనలు ? దేశ ప్రగతికి పునాదులు” అనే స్ఫూర్తితో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



డెస్క్,నేటిధాత్రి:
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

- "ఉసిరి టీ" తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం
- ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



హైదరబాద్,నేటిధాత్రి:
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్ధవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ం% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..


బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెంది పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**వైడ్ టు క్లోజ్ పుషప్**

ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

**డంబెల్ బెంచ్ ప్రెస్**

ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు 'వి' ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

**ఇంక్లైన్ డంబెల్ ఫ్లై**

డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

**కేబుల్ క్రాసోవర్**

ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

**కోబ్రా పోజ్**

ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల తిరుగులేని పాలన

## మాస్ లీడర్‌గా కాంగ్రెస్‌ను నిలబెట్టిన రేవంత్





మొదటి పేజీ తరువాయి

### రైతు సంక్షేమం

తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్న ప్రజా ప్రభుత్వం అన్నదాతల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతోంది. "రైతు సంక్షేమమే శ్వాసగా" ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతఅత్వంలోని కాంగ్రెస్ సర్కార్ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ వ్యవసాయ రంగాన్ని దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబెడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఇ చ్చిన మాట ప్రకారం కేవలం స్వల్ప వ్యవధిలోనే రూ. 2 లక్షల వరకు గల రూ. 20,617 కోట్ల మేర రైతు రుణాలను మాఫీ చేసి, దాదాపు 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు బ్యాంకుల అప్పుల భారం నుండి విముక్తి కల్పించింది.

**రైతు భరోసా నిధుల వెల్లువ:** సాగు పెట్టుబడి సాయంకింద లబ్ధిదారులైన అర్హులైన కోట్లాది మంది రైతుల ఖాతాల్లోకి రూ. 9,000 కోట్ల నిధులను నేరుగా జమ చేసి ప్రభుత్వం అండగా నిలిచింది.

**ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు:** అన్నదాతలు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, రికార్డు స్థాయిలో రూ. 90,000 కోట్ల నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి చెల్లించింది.

**వరి పంటకు అదనపు బోనస్:** రైతులను మరింత ప్రోత్సహించేందుకు సాధారణ ధరలతో పాటు వరి పంటకు క్వింటాలుకు రూ. 500 ల ప్రత్యేక బోనస్ సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. పంట పొలాలకు అంతరాయం లేని, నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం బడ్జెట్ నుండి ఏకంగా రూ. 30,000 కోట్ల ను కేటాయించి రైతులకు వెలుగులు నింపింది. వ్యవసాయం.. దండగ కాదు పండుగముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో కూడిన పారదర్శక విధానాల వల్ల తెలంగాణలో వ్యవసాయం ఇ ప్పుడు ఒక లాభసాటి వ్యాపారంగా మారుతోంది. రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండాసకాలంలో లభ్యతను పర్యవేక్షించడం మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవడంద్వారా క్షేత్రస్థాయిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.అప్పుల ఊబిలో ఉన్న రైతన్నను రాజును చేయడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ ముందుకు సాగుతున్న తీరుపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



### యువతకు ఉపాధి

తెలంగాణను ఉపాధి నిలయంగా మార్చడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. గత పాలకుల నిర్లక్ష్యంతో నిరాశలో మునిగిపోయిన నిరుద్యోగ యువతకు నూతన భరోసా కల్పిస్తూ, రికార్డు స్థాయిలో ఉద్యోగాల భర్తీ మరియు ఉపాధి అవకాశాల సఅష్టితో రాష్ట్రంలో సరికొత్త శకానికి శ్రీకారం చుట్టింది. యువతకు కేవలం ఉద్యోగాలు ఇవ్వడమేకాకుండా, వారిని అంతర్జాతీయ స్థాయి నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సరికొత్త పారదర్శక విధానాలతో టీజీపీఎస్సీ ద్వారా దాదాపు 70,000 కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలనువిజయవంతంగా భర్తీ చేసి, నిరుద్యోగులకు నియామక పత్రాలను అందజేసింది. యువత ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో మరో 40,000 ఖాళీలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించి, ఉద్యోగ నోటిఫికేషన్ల ప్రక్రియను వేగవంతం చేశారు. గతంలో నోటిఫికేషన్లు ఆలస్యం కావడం వల్ల అర్హత కోల్పోయిన లక్షలాది మంది అభ్యర్థుల కోసం గరిష్ట వయోపరిమితిని 44 సంవత్సరాలకు (రిజర్వేషన్ అభ్యర్థులకు 49 ఏళ్ల వరకు) పెంచుతూచారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఎంతో మంది నిరుద్యోగుల ప్రభుత్వ ఉద్యోగ కల మళ్లీ సజీవమైంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో వఅత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఏటా వేలాది మంది యువత కార్పొరేట్ సంస్థలలో మేటి ఉద్యోగాలు సాధించే అవకాశం లభించింది.స్వయం ఉపాధికి 'రాజీవ్ యువ వికాసం': నిరుద్యోగ యువత సొంతంగా వ్యాపారాలు మరియు పరిశ్రమలు స్థాపించుకునేందుకు వీలుగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆర్థిక సాయం మరియు సబ్సిడీలను అందిస్తూ ప్రభుత్వం తోడ్పాటునందిస్తోంది. రాష్ట్రానికి అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించడం ద్వారా ఐటీ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలలో వేలాది కొత్త ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు లభించేలా పారిశ్రామిక రంగాన్ని ప్రభుత్వం ప రుగులు పెట్టిస్తోంది. గతంలో లాగా పేపర్ లీకేజీలు, కోర్టు కేసుల రొంపిలో ఉద్యోగ నియామ కాలు చిక్కుకోకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీ బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేసింది. అత్యంత పారదర్శకంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 మరి యు డీఎస్సీ (డీఎస్సీ) పరీక్షలను నిర్వహిస్తూ ప్రతిభావంతులైన యువతకు సగర్వంగా ఉద్యోగాలుకల్పిస్తోంది. తెలంగాణ పునర్నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతపై రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు మరియు విద్యార్థి లోకం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తోంది.

### విశ్వనగరంగా హైదరాబాద్

తెలంగాణ ఆర్థిక వఅద్ధికి ఇంజన్‌గా నిలిచే భాగ్యనగరాన్ని ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ నగరాల సరసన నిలబెట్టేందుకు ప్రజా ప్రభుత్వం సరికొత్త చరిత్రను లిఖిస్తోంది. ముఖ్యమంత్రి అను ముల రేవంత్ రెడ్డి అద్భుత దార్శనికతతో, భవిష్యత్ తరాల అవసరాలను దఅష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌ను అంతర్జాతీయ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు. కేవలం ఐటీ రంగానికే పరిమితం కాకుండా, సుస్థిర పర్యావరణం, అద్భుతమైన మౌలిక సదుపాయాలు మరియు భారీ పెట్టుబడులసమ్మేళనంతో నగరాన్ని పరుగులెత్తిస్తున్నారు.

**భారత్ ఫ్యూచర్ సిటీ :** దాదాపు 30,000 ఎకరాల విస్తీర్ణంలో దేశంలోనే మొట్టమొదటి 'నెట్-జీరో స్మార్ట్ సిటీ'గా దీనిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ సిటీ) అంతర్జాతీయ డేటా సెంటర్లు, అధునాతన మాన్యుఫాక్చరింగ్ మరియు గ్లోబల్ రీసెర్చ్ హబ్‌గా ఫ్యూచర్ సిటీ నిలవనుంది.

**మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు:** నగర చారిత్రక వైభవాన్ని పునరుద్ధరిస్తూ, 55 కిలోమీటర్ల పొడవైన మూసీ నది కారిడార్‌ను పర్యావరణ హితంగా, అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు తొలి విడతగా రూ. 7,345.12 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసి పనులను వేగవంతం చేసింది.

**మెగా మౌలిక వసతుల ప్యాకేజీ:** హైదరాబాద్ నగర రవాణా రంగాన్ని బలోపేతం చేసేందుకు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కనెక్టివిటీ కోసం మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణతో పాటు ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్ ఆర్ ఆర్) పనులను ప్రభుత్వం శరవేగంగా ముందుకు తీసుకువె ళ్తోంది.

**గ్లోబల్ నాలెడ్జ్ అండ్ స్కిల్ హబ్:** యువతకు అంతర్జాతీయ ఉపాధి నైపుణ్యాలను అందించేందు కు 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతిష్టాత్మక విదేశీ యూనివర్సిటీల (ఉదాహరణకు యూనివర్సిటీ ఆఫ్ లండన్) ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌కు తీసుకువస్తున్నారు.

**సమగ్ర నగర పరిపాలన:** పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మెట్రోపాలిటన్ ప్రాంతాలకు హైడ్రా, జలమండలి, పోలీస్ మరియు మున్సిపల్ వ్యవస్థలను సమన్వయం చేస్తూ క్యూర్-2026 చట్టం ద్వారా అత్యుత్తమ పారదర్శక పరిపాలనను అందిస్తున్నారు. ప్రపంచ దిగ్గజాలకు ఏకైక చిరునామాఅమెరికా, యూరప్ దేశాలలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా జరిపిన పర్యటనల ఫలితంగా ప్రపంచ ఐటీ దిగ్గజాలు (యాపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, ఎన్విడియా, అమెజాన్) తమ అతిపెద్ద క్యాంపస్‌లను, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను (జీసీసీ) హైదరాబాద్‌లో మరింత విస్తరిస్తున్నాయి. పెట్టుబడుల పరంగా మన హైదరాబాద్ పొరుగు రాష్ట్రాల నగరాలనే కాకుండా, అంతర్జాతీయ నగరాలైన సింగపూర్, టోక్యోలతో పోటీ పడేలా ఎదుగుతోంది. రాబోయే రోజుల్లో తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రణాళికలో.. హైదరాబాద్‌ను అత్యంత నివాసయోగ్యమైన, పచ్చని, సురక్షితమైన అంతర్జాతీయ మహానగరంగా తీర్చిదిద్దుతున్న రేవంత్ సర్కార్ విజన్‌పై పారిశ్రామికవేత్తలు, నగర ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

### పెట్టుబడుల ప్రవాహం

తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే పటిష్ట లక్ష్యంతో దూసుకు పోతున్న ప్రజా ప్రభుత్వం.. పారిశ్రామిక రంగంలో సరికొత్త రికార్డులను సఅష్టిస్తోంది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి లండన్, అమెరికా మరియు దావోస్ వేదికలపై స్వయంగా జరిపిన పర్యటనలు, ప్రదర్శించిన పారదర్శక విధానాల వల్ల రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల వరదపారుతోంది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు ఏకైక నమ్మకమైన చిరునామాగా తెలంగాణ నేడు దేశంలోనే అ గ్రగామిగా నిలిచింది. రాష్ట్రంలో అత్యంత సులభతరమైన వాణిజ్య విధానాల అమలు వల్ల టీజీ-ఐపాస్ ద్వారా ఏకంగా రూ. 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయి. వీటి ద్వారా సుమారు 78,000 మందికి పైగా యువతకు కొత్త ఉ ద్యోగావకాశాలు లభించాయి. ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ వేదికగా దేశ విదేశీ దిగ్గజ సంస్థలతో ఏకంగా రూ. 5.75 లక్షల కోట్ల విలువైన చారిత్రాత్మక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ప్రపంచ ఈ-కామర్స్, క్లౌడ్ దిగ్గజం అమెజాన్ తెలంగాణలో తన మౌలిక వసతులవిస్తరణకుగాను రాబోయే కాలంలో ఏకంగా 7 బిలియన్ డాలర్ల (రూ. 60,000 కోట్లపైగా) అదనపు పెట్టుబడిని ప్రకటించి పనులను శరవేగంగా ప్రారంభించింది. అంతర్జాతీయ స్థాయి 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుపై నమ్మకంతో ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ రాబోయే దశాబ్ద కాలంలో తెలంగాణలో ఏకంగా రూ. 1 లక్ష కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు సంచలన ప్రకటన చేసింది. ప్రభుత్వ నిరంతర ప్రోత్సాహం వల్ల 2025-26 నాటికి తెలంగాణ ఐటీఎగుమతులు రికార్డు స్థాయిలో రూ. 3.97 లక్షల కోట్లకు చేరగా, ఐటీ రంగంలో ప్రత్యక్ష ఉద్యోగాల సంఖ్య 12.14 లక్షల మార్కును దాటింది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతుల లభ్యత వల్ల హైదరాబాద్ నగరంలో బీఎఫ్ఎస్ఐ, లైఫ్ సైన్సెస్ రంగాలకు చెందిన 355కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఏర్పాటయ్యాయి. 2026 సంవత్సరంలోనే కొత్తగా మరో 40 అంతర్జాతీయ కంపెనీలు హైదరాబాద్‌ను తమ గమ్యస్థానంగా ఎంచుకున్నాయి. ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల అభివఅద్ధి కోసం ప్రభుత్వం నూతన 'లైఫ్ సైన్సెస్ పాలసీ-2026' తీసుకురావడంతో పాటు, పచ్చని పర్యావరణమే లక్ష్యంగా గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) తయారీ రంగానికి భారీ రాయితీలను ప్రకటిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. గత ప్రభుత్వాల పారిశ్రామిక సానుకూల విధానాలను కొనసాగిస్తూనే, వ్యవస్థను మరింత ప్రక్షాళన చేసి ఇన్వెస్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి సంపూర్ణ భరోసా కల్పించారు. కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, గడిచిన వెయ్యి రోజుల్లో కుదిరిన పెట్టుబడి ప్రతిపాదనలలో దాదాపు 40 శాతానికి పైగా పెట్టుబడులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో వాస్తవ రూపంలోకి తీసుకురావడంలో రేవంత్ సర్కార్ అద్భుతమైన ప ట్టుదలను ప్రదర్శించింది. ప్రపంచంతో పోటీ పడుతూ తెలంగాణను పారిశ్రామిక రంగంలో అగ్రపథాన నిలుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల ద్వయంపై పారిశ్రామిక వర్గాల నుండి ప్రశంసల వర్షం కురుస్తోంది.

### మాస్ లీడర్‌గా రేవంత్‌రెడ్డి

అనేది రాజకీయ విశ్లేషకుల్లో అత్యంత ఆసక్తికరమైన మరియు చర్చనీయాంశమైన ప్రశ్న. దీనికి అవును, కాదు అనే రెండు కోణాలు ఉన్నాయి. కాంగ్రెస్ ఒక జాతీయ పార్టీగా బలమైన పునాదిని కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆ పార్టీకి ప్రధాన మూలస్తంభంగా, తిరుగులేని ప్రజాకర్షణ గల నాయకుడిగా ఎదిగారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి తరహాలో దూకుడుగా ఉ ంటూ, ప్రజలను భారీగా ఆకర్షించగల మరొక ప్రత్యామ్నాయ నా యకుడు కనిపించడం లేదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలకడంలో రేవంత్ రెడ్డి పోరాట పటిమ, వ్యూహాలు కీలక పాత్ర పోషించాయి. కేసీఆర్, కేటీఆర్, మరియు పుంజుకుంటున్న బీజేపీ వంటి బలమైన ప్రతిపక్షాలను అంతే దీటుగా ఎదుర్కోవడంలో రేవంత్ శైలి ప్రత్యేకమైనది. కాంగ్రెస్ పార్టీలో ఎప్పటినుంచో ఉ న్న సీనియర్ల గ్రూపు రాజకీయాలను, అసంతఅప్తులను తన పట్టుతో ఒకతాటిపైకి తెచ్చి నడిపించడంలో రేవంత్ రెడ్డి సఫలమయ్యారు. ఆయన లేకపోతే గ్రూపు తగాదాలు మళ్లీ పెచ్చరిల్లి పార్టీ బలహీనపడే ప్రమాదం ఉంది. . అయితే కాంగ్రెస్ అనేది ఒక వ్యక్తిపై మాత్రమే ఆధారపడే ప్రాంతీయ పార్టీ కాదు. దానికి దశాబ్దాల చరిత్ర, ప్రతి గ్రా మంలోనూ బలమైన క్యాడర్ ఓటు బ్యాంకు ఉన్నాయి.రేవంత్ రెడ్డి కాకుండా పార్టీలో భట్టి విక్ర మార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు వంటి అత్యంత అనుభవజ్ఞులైన, క్లీన్ ఇమేజ్ ఉన్న సీనియర్ నాయకులు ఉన్నారు. వీరంతా సంయుక్తంగా పార్టీని నడిపించగలరు. కాంగ్రెస్ అధిష్ఠానం (రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే) మద్దతు మరియు వారు తీసుకునే సంక్షేమ నిర్ణయాలు ఎల్లప్పుడూ పార్టీకి రక్షణ కవచంగా నిలుస్తాయి. సారాంశం ఏమిటంటే, రేవంత్ రెడ్డి లేకుండా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అంతర్థానమైపోదు, కానీ తెలంగాణలో అధికారాన్ని నిలబెట్టుకోవడం మరియు ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కోవడం మాత్రం అత్యంత క్లిష్టంగా మారుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి ఒక 'ఇంజన్' లాంటివారు, ఆయన లేకపోతే పార్టీ మనుగడ సాగించినప్పటికీ దాని వేగం, పట్టు గణనీ యంగా తగ్గే అవకాశం ఉంది.

### రేవంత్ ముందున్న సవాలు

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 'అసలు కాంగ్రెస్' వర్సెస్ 'వలస కాంగ్రెస్' ఆధిపత్య పోరు నడుస్తోంది.పాత నాయకులు తమను తాము "అచ్చా కాంగ్రెస్" లేదా "పచ్చా కాంగ్రెస్" లాయలిస్టులుగా చెప్పుకుంటూ ఉంటారు. అదే సమయంలో, టీడీపీ మరియు బీఆర్ఎస్ నుండి వచ్చిన ఎమ్మెల్యేలు, నేతలకు రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారంటూ అంతర్గత అసమ్మతి వ్యక్తమవుతోంది. ఇటీవల కేబినెట్ మార్పుల సమయంలో మరియు పార్టీలో తీ సుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై పాత నియోజకవర్గాల సీనియర్లు పలుమార్లు అధిష్ఠానానికి ఫిర్యాదులు చేశారు. ఒకవైపు వలస వచ్చిన ఎమ్మెల్యేల చేరికలు పెరగడం, మరోవైపు పాత కాంగ్రెస్ నేతలు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నించడం వల్ల క్షేత్రస్థాయి క్యాడర్‌లో అయోమయం నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ఇరు వర్గాలను సమన్వయం చేయడం ఒక పెద్ద టాస్క్‌గా మారింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ సవాళ్లను తట్టుకోవాలంటే.. పాత నేతల అనుభవాన్ని, వలస నేతల దూకుడును కలిపి 'కలెక్టివ్ లీడర్‌షిప్'గా ముందుకు తీసుకెళ్లడం కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం.




### "కాంగ్రెస్ హైకమాండ్ బ్లూ ఐడ్ బాయ్"

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం నుండి అత్యంత బలమైన, సంపూర్ణ మద్దతు లభిస్తోంది. పార్టీని రాష్ట్రంలో విజయపథంలో నడిపించి, ప్రభుత్వం విజయవంతంగా 1000 రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న వేళ, ఢిల్లీ పెద్దల వద్ద రేవంత్ రెడ్డి స్థానం మరింత బలోపేతమైంది. కాంగ్రెస్ హైకమాండ్ రేవంత్ రెడ్డికి అంతటి ప్రాధాన్యత ఇవ్వడానికి గల ప్రధాన కారణాలను పరిశీలిస్తే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాల్లో రాహుల్ గాంధీ నేరుగా రేవంత్ రెడ్డితో చర్చిస్తారని రాజకీయ వర్గాల్లో బలమైన టాక్ ఉంది. రేవంత్ రెడ్డి బహిరంగంగానే తన అంతిమ లక్ష్యం రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడడమేనని పలుమార్లు ప్రకటించారు. ఈ విధేయత అధిష్ఠానం వద్ద ఆయనకు తిరుగులేని క్రెడిట్ తెచ్చిపె ట్టింది.రాష్ట్ర కాంగ్రెస్‌లో పాత, కొత్త నాయకుల మధ్య ఎప్పుడు చిన్నపాటి వివాదాలు రేగినా రే వంత్ రెడ్డి వాటిని డీల్ చేస్తున్న తీరుకు అధిష్ఠానం ముగ్ధులైంది. ఇటీవల మంత్రి కొండా సురేఖవంటి కీలక నేతల వివాదాలు తలెత్తినప్పుడు, రేవంత్ రెడ్డి తనదైన శైలిలో వాటిని పరిష్కరించి పార్టీ లైన్‌ను కాపాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను వరుసగా రెండోసారి అధికారంలోకి తీసుకురా వాలన్నా, ప్రతిపక్షాల వ్యూహాలను తిప్పికొట్టాలన్నా రేవంత్ నాయకత్వానికి ప్రత్యామ్నాయం లేదని హైకమాండ్ బలంగా నమ్ముతోంది. ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్‌లో ఖాళీలను భర్తీ చేయడం మరియు శాఖల మార్పుల విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం (మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్) రేవంత్ రెడ్డికి 'ఫ్రీ హ్యాండ్' (పూర్తి స్వేచ్ఛ) ఇచ్చినట్లు తెలుస్తోంది.ఎంతో మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నప్పటికీ, హైకమాండ్ మాత్రం రేవంత్ రెడ్డి పంపిన నివేదికలకే మొగ్గు చూపుతోంది. కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి దక్షిణాదిలో కర్ణాటకతర్వాత అత్యంత బలమైన అండగా నిలుస్తోంది తెలంగాణనే. కేంద్రంలో బీజేపీ-ఎన్‌డీఏ ప్రభు త్వ విధానాలను, ప్రధాని మోదీని దక్షిణాది రాష్ట్రాల తరఫున ధీటుగా ఢీకొట్టడంలో రేవంత్ రెడ్డి చూపిస్తున్న దూకుడు హైకమాండ్‌కు ఎంతగానో నచ్చింది. అందుకే ప్రతిపక్షాలు సైతం రేవంత్ రెడ్డిని "కాంగ్రెస్ హైకమాండ్ బ్లూ ఐడ్ బాయ్" అని విమర్శిస్తుంటాయి. తెలంగాణ కాంగ్రెస్ లో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి సీనియర్ గ్రూపులు ఉన్నప్పటికీ... ప్రస్తుతానికి రేవంత్ రెడ్డి మాటే అధిష్ఠానం మాటగా సాగుతోంది. 2034 వరకు తానే తెలంగాణ ముఖ్య మంత్రిగా ఉంటానంటూ రేవంత్ రెడ్డి ధీమాగా ప్రకటనలు చేయడం వెనుక కూడా ఈ 'ఢిల్లీ పెద్దల సంపూర్ణ అండదండలు' ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999